


# మనం
## ఖమ్మం
భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

శనివారం । 08 । జూలై । 2023 । పేజీలు : 11




# అభివృద్ధిలో ఖమ్మం నగరం ముందంజ

### 'వాడ వాడ పువ్వాడ కార్యక్రమం'లో మంత్రి పువ్వాడ
### 29, 30 డివిజన్లలో ఉదయం పర్యటన



**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** నగర ప్రజలకు అవసరాలకనుగుణంగా, అభివృద్ధి పనులను పూర్తి చేసి నగరాన్ని అన్ని రంగాలలో ముందంజలో ఉంచడం జరిగిందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్కుమార్ తెలిపారు. శుక్రవారం మంత్రి డివిజన్లలో పర్యటించి చేపట్టిన పనులు, ఇంక ఏవైన సమస్యలు ఉన్నాయ అని స్వయంగా నగరవాసులతో మాట్లాడుతూ వివరాలను తెలసుకొని అక్కడికక్కడే పరిష్కారం చూపారు. 'వాడ వాడ పువ్వాడ' కార్యక్రమంలో భాగంగా ఖమ్మం నగరంలోని 29, 30వ డివిజన్ లలో మంత్రి అధికారులతో కలిసి పర్యటించారు. తొలుత ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ లోకి వెళ్ళి అక్కడ సౌకర్యాలను పరిశీలించారు. పార్క్ లో ఉన్న చేస్ బోర్డ్, ఓపెన్ జిమ్, వాకింగ్ ట్రాక్ ను పరిశీలించి వాకర్స్ తో మంత్రి మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి డివిజన్ లోని ఇంటింటికి నేరుగా వెళ్లి ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ ద్వారా వస్తున్న త్రాగునీటిని పరిశీలించారు. నీరు పుష్కలంగా వస్తున్నాయని ఆయా గృహం లోని మహిళ చెప్పడంతో మంత్రి పువ్వాడ 7లో..

# భద్రాద్రిలో వేడెక్కిన రాజకీయం

### గెలుపు కోసం ప్రజల్లోకి సిపిఎం
### పొంగులేటి చేరికతో మరింత బలపడిన కాంగ్రెస్
### అభ్యర్థి ఎవరో తెలియక అయోమయంలో బిఆర్ఎస్



**భద్రాచలం, జూలై 8( మనం న్యూస్) :** భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా రాజకీయం వేడెక్కుతుంది. గత కొన్ని రోజులుగా అన్ని పార్టీలు గెలుపు కోసం సభలు ,సమావేశాలు ఏర్పాటు చేసుకొని తమ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. భద్రాచలం నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్, సిపిఎం కు బలమైన ఓటు బ్యాంక్ ఉంది.2019 ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పొదెం వీరయ్య విజయం సాధించారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ బలంగానే ఉంది. ఇప్పుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గం కూడా తోడవడంతో మరింత బలపడింది.2024 జరిగే ఎన్నికల్లో మళ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలవటం ఖాయమని కాంగ్రెస్ శ్రేణులు భావిస్తున్నాయి. పొదెం వీరయ్య ఐదేళ్ల కాలంలో నియోజకవర్గ అభివృద్ధి చేయలేదని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష ఎమ్మెల్యే కావడంతోనే నిధులు మంజూరు చేయకుండా కక్షపూరిత ధోరణి అవలంబించిందని కాంగ్రెస్ నాయకులు ఆరోపిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర్ భద్రాచలం 7లో..

# 'సరిహద్దు'లే అండ

- అక్రమంగా చెరువులో మట్టి తవ్వకాలు
- స్పందించిన రెవెన్యూ శాఖ – జేసిబి పోలీస్ స్టేషన్ కు తరలింపు





**కారేపల్లి రూరల్, జూలై7 (మనం న్యూస్) :** కాదేది మట్టి తవ్వకాలకు అనర్హం అన్న చందంగా మట్టి తవ్వకందారుల పరిస్థితి మండలంలో నెలకొంది. మండల పరిధిలోని గిద్దవారి గూడెం గ్రామపంచాయతీ శివారులోని శ్మశాన వాటిక వద్ద గల చెరువులో గత పది రోజులుగా పలు దఫాలుగా మట్టితవ్వకాలు జరుగుతున్నాయి. అయితే ఈ చెరువు కారేపల్లి, కామేపల్లి మండలాల మధ్య ఉంది. మట్టి తోలుకోవడానికి అనుకూలమైన ప్రాంతం కారేపల్లి మండలంలో మాత్రమే ఉంది. ఇక్కడే మట్టి తవ్వకం దారులు తమ తెలివితేటలు ప్రదర్శించారు. అనుమతులు లేకుండా చెరువులో ఐదు నుంచి ఆరడుగుల పైన గుంతలు తవ్వుతూ మట్టిని అమ్ముకుంటున్నారు. అడగడానికి వచ్చిన ప్రజాప్రతినిధిలు గాని, కింది 7లో..



# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం

- సెప్టెంబర్ 23 వరకు నిర్వహణ
- ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి : మంత్రి పువ్వాడ

7 లో





# రైతుల వెంటే నేను...

## పార్లమెంట్ లో  కొత్త రైల్వే లైన్ పై మాట్లాడతా!
## ఖమ్మం జిల్లా బయట నుంచి లైన్ వేసుకోండి!
## రైల్వే మంత్రి దృష్టికి రైల్వే లైన్ సమస్య
## బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు స్పష్టీకరణ

**ఖమ్మం, జూలై 07(మనం బ్యూరో) :** ఖమ్మం జిల్లా ప్రజలకు, రైతులకు ఎంతో నష్టదాయకంగా పరిణమించిన డోర్నకల్ – మిర్యాలగూడ నూతన రైల్వే లైన్ ను ఎట్టి పరిస్థితుల్లోను ఖమ్మం జిల్లాలో అనుమతించే ప్రసక్తేలేదని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాకు ఎటువంటి ఉపయోగం లేని ఈ రైల్వే లైన్ ను జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి తీసుకెళితే తమకు ఎటువంటి అభ్యంతరం లేదని ఇప్పటికే సంబంధిత ఉన్నతాధికారులకు స్పష్టం చేయడం జరిగిందని నామ పేర్కొన్నారు. ఈ కొత్త రైల్వే లైన్ వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగం, ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నందున ఎట్టి పరిస్థితుల్లోను ఈ నూతన రైల్వే మార్గాన్ని జిల్లాలో అనుమతించే ప్రసక్తే లేదని ఖరా ఖండిగా మరోసారి చెప్పారు. ఈనెలలో ప్రారంభమయ్యే పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో డోర్నకల్ – మిర్యాలగూడ రైల్వే లైన్ గురించి ప్రధానంగా ప్రస్తావిస్తానని నామ ఖమ్మం జిల్లాకు చెందిన అన్నదాతలకు, ప్రజలకు అభయం, భరోసా ఇచ్చారు. జిల్లా ప్రజలకు ముఖ్యంగా తన పార్లమెంట్ పరిధిలోని ఏ ఒక్క రైతుకు కానీ, ప్రజలకు కానీ ఈ కొత్త రైలు మార్గం వల్ల నష్టం జరిగితే సహించేది లేదన్నారు. ఖచ్చితంగా అడ్డుకుని తీరుతానన్నారు. ఇప్పటికే జాతీయ రహదారులు,ఇతర వాటి వల్ల రైతులు తమ విలువైన భూములను కోల్పోయి, నష్టపోయారని, మళ్లీ ఇప్పుడు ఈ కొత్త రైలు మార్గం వల్ల అరకొరగా ఉన్న కొద్దిపాటి విలువైన భూములను కోల్పోవడానికి సిద్ధంగా లేరని చెప్పారు. రైలు మార్గం ప్రతిపాదించిన ఏరియాల్లోని భూములు ఎంతో విలువైనవని, రియల్ ఎస్టేట్ వెంచర్లు, పేదల ఇండ్లు భూముల్లో ఉన్నాయని తెలిపారు. ఈ నూతన రైలు మార్గం వల్ల ఖమ్మం జిల్లాకు చెందిన రైతాంగానికి జరుగుతున్న నష్టం వివరాలతో పాటు ఇతర అన్ని అంశాలను పార్లమెంట్ సాక్షిగా కేంద్రం దృష్టికి తీసుకెళతానని నామ తెలిపారు. పార్లమెంట్లో ఈ అంశాన్ని లేవనెత్తడంతో పాటు సంబంధిత కేంద్ర రైల్వే మంత్రిపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు చెప్పారు. తాను మొదటి నుంచి కూడా జిల్లాలో ఈ రైలు మార్గానికి వ్యతిరేకమని చెప్పారు. ఇటీవల జరిగిన దిశ కమిటీ సమావేశంలో కూడా ఈ విషయమై సంబంధింత అధికారులను పిలిపించి, మాట్లాడడం జరిగిందని, ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా బయట నుంచి ఈ నూతన రైలు మార్గాన్ని నిర్మించుకోవచ్చని తాను ఆ సమావేశంలో రైల్వే అధికారులకు స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు.

ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రితోను, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులతోను ఈ విషయమై చర్చించడం జరిగిందని నామ చెప్పారు. ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి ఉపయోగం లేని ఈ కొత్త రైల్వే లైన్ తమకు అవసరం లేదని తాను ఖరా ఖండిగా రైల్వే మంత్రికి మళ్లీ స్పష్టం చేస్తానని అన్నారు. ఈ విషయంలో రైతులు, ప్రజలు చేసే ఎటువంటి అందోళనకైనా తన సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారికి అండగా ఉంటానని ప్రజల అభీష్టమే తన అభిమతమని నామ నాగేశ్వరరావు వెల్లడించారు.

# పరిసరాల పరిశుభ్రతతో రోగాలు మాయం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మాలతి

**ఖమ్మం, జూలై 7(మనం బ్యూరో):** సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్గివుండాలని, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత తో వ్యాధులు దరిచేరకుండా కాపాడుకోవచ్చని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. మాలతి అన్నారు. వర్షాకాలం కావున దోమలు అభివృద్ధి చెంది, దోమలతో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ఆమె తెలిపారు. ఖమ్మం జిల్లాలో 2023 సంవత్సరంలో ఇప్పటివరకు 18 డెంగ్యూ పాజిటివ్ కేసులు నమోదు అయినట్లు, పాజిటివ్ వచ్చిన వారికి చికిత్స అందించి, ఆయా కేసుల ఇంటి లోపల, బయట, పరిసరాల్లో పైరిత్రం పిచికారీ చేయించి, వ్యాధి ప్రబలకుండా అన్ని రకాల చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. గత సంవత్సరం (2022)లో జిల్లాలో 711 పాజిటివ్ కేసులు రాగా, ముందస్తు నియంత్రణ చర్యలు వల్ల డెంగ్యూ పాజిటివ్ కేసులు చాలా వరకు తగ్గినట్లు ఆమె అన్నారు. ఈడీస్ ఈజిప్టే అనే దోమకాటు వల్ల డెంగ్యూ వ్యాధి వస్తుందని ఆమె తెలిపారు. నవజాత శిశువులు, గర్భిణీ స్త్రీలు, చిన్న పిల్లలు, వృద్ధులు, వ్యాధి నిరోధక శక్తి తక్కువ కలిగియున్నవారికి ఈ వ్యాధి సోకే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆమె అన్నారు. దోమల నియంత్రణతో వ్యాధి కట్టడి చేయవచ్చన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాలు డ్రై డే లుగా పాటించాలని, ఆ రోజుల్లో ఇల్లు, ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని తొలగించడం, ఇంటిలో ఉన్న నీటి తొట్టెలు, సిమెంట్ కుండీలు, డ్రమ్ములలో ఉన్న నీటిని మొత్తం పారబోసి, శుభ్రంగా కడిగి, ఆరబెట్టినా తరవాత నీరు నింపుకోవాలన్నారు. దీనివల్ల ఈడిస్ దోమ జీవిత చక్రానికి అంతరాయం ఏర్పడి, లార్వాలు అంతరిస్తాయన్నారు. దోమల నియంత్రణలో ప్రజలు పాలుపంచుకోవాలని జిల్లా వైద్యాధికారిణి అన్నారు. పనికిరాని గుంతలను, లోతట్టు ప్రదేశాలను, వాడని బావులను పూడ్చి, నీరు నిల్వ కాకుండా చూడాలన్నారు. కొబ్బరిబోండాలు, ప్లాస్టిక్ కప్పులు, పగిలిపోయిన మట్టి కుండలు, పాడైన టైర్లు లేకుండా చూడాలని ఆమె తెలిపారు. చెత్త, చెదారం మురుగు కాల్వల్లో చేరకుండా చూడాలన్నారు. మురుగుకాల్వల్లో పూడిక తీసి, నీరు పారేలా చేయాలన్నారు. కంప చెట్లు, పిచ్చి మొక్కలను తొలగించాలని, పరిసరాల పారిశుద్ధ్యం పాటించాలని ఆమె తెలిపారు. చికిత్స కన్నా నివారణ చాలా సులువు అని గ్రహించి, దోమలు పుట్టకుండా, కుట్టకుండా అన్ని చర్యలు తీసుకోవాలని వైద్యాధికారిణి తెలిపారు.

# జనసేన నాయకుల రిలే నిరాహారదీక్ష

**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థల మీద చర్యలు తీసుకోవాలి అని జనసేన పార్టీ ఖమ్మం అసెంబ్లీ తరుపున కొత్త కలెక్టరేట్ సమీపంలో ఉన్న ధర్నా చౌక్ లో రిలే నిరాహారదీక్ష చేశారు . ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ వలన మధ్యతరగతి ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు అని , ఫీజుల నియంత్రణ కోసం ఫీజుల నియంత్రణ కమిటీ ఏర్పాటు చేయాలి , నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలలో పాఠ్యపుస్తకాలను అధిక రేటుకు అమ్ముతూ సొమ్ములు చేసుకుంటున్న ప్రైవేట్ విద్యాసంస్థలపై జిల్లా చర్యలు తీసుకోవాలి , అలాగే సరైన అనుమతుల లేని విద్యా సంస్థలను , సీజ్ చేయాలని జిల్లా కలెక్టర్ ను మరియు విద్యాశాఖాధికారిని రామకృష్ణ మిరియాల డిమాండ్ చేశారు . లేని పక్షంలో కలెక్టరేట్ ను ముట్టడి చేస్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు బండారు రామకృష్ణ , ఖమ్మం నగర కమిటీ అధ్యక్షులు మెడబోయిన కార్తిక్ , ప్రధాన కార్యదర్శి యాసంనేని అజయ్ కృష్ణ , ఉపాధ్యక్షులు దేవేందర్ , రఘునాధపాలెం మండల నాయకులు సచ్చు స్రవంత్ కన్నా , నగర ఆర్గనైజింగ్ సెక్రెటరీ తుడుం ఉత్తమ్ రాజు , బాణాల శ్రీకాంత్ , సెక్రెటరీ లు లింగాల పుల్లారావు పాల్గొన్నారు .




# కూనంనేని అక్రమ అరెస్టును నిరసిస్తూ సిపిఐ ప్రదర్శన

## మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టును ఖండిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రదర్శన నిర్వహించారు. స్థానిక సిపిఐ కార్యాలయం నుండి బైపాస్ రోడ్డు వరకు ప్రదర్శనగా వెళ్లి మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. కూనంనేని సాంబశివరావును వరంగల్ పోలీసులు అరెస్టు చేసిన విషయం విధితమే. దిష్టిబొమ్మ దగ్ధం అనంతరం ఆందోళనకారులను ఉద్దేశించి సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు మాట్లాడుతూ ప్రధాని మోడీకి తెలంగాణ రాష్ట్రంలో పర్యటించే హక్కు లేదన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన ఏ ఒక్క హామీని మోడీ సర్కార్ నిలబెట్టుకోలేదన్నారు. హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు కూనంనేని సాంబశివరావు సహా పలువురిని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. మీరిచ్చిన హామీలనే అమలు చేయమని అడగడం నేరమా అని హేమంతరావు ప్రశ్నించారు. సాంబశివరావు సహా అరెస్టు చేసిన వారందరినీ తక్షణం టీషరతుగా విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విభజన సందర్భంగా బయ్యారం ఉక్కు కర్మాగారం, వరంగల్ కోచ్ ఫ్యాక్టర్ గిరిజన యూనివర్సిటీ సహా పలు హామీలను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. మోడీ తెలంగాణ పట్ల వివక్షత చూపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మతోన్మాద చర్యలు కాకుండా ఈ రాష్ట్రానికి ఏమిచ్చారో ప్రధాని మోడీ వరంగల్ సభలో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మోడీ గో బ్యాక్ అంటూ నినాదాలు చేశారు. సాంబశివరావును విడుదల చేయాలంటూ ఆందోళన కారులు నినదించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు శింగు నర్సింహారావు. పోటు కళావతి, మహ్మద్ నలాం, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు యానాలి సాంబశివరెడ్డి, ఇటికాల రామకృష్ణ, తాటి నిర్మల, నిమ్మతోట రామకృష్ణ, ఏటు, మద్దోజు శ్రావణ్, సైదా, యమాల గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.



# ఆర్జేసి విద్యార్థికి రాష్ట్ర స్థాయి మూడో ర్యాంక్

## సాధారణ విద్యార్థులతో స్టేట్ , 4 ర్యాంకులు
## విద్యార్థులను అభినందించిన కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ

**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** ఇంటర్మీడియట్ బోర్డు శుక్ర వారం విడుదల చేసిన ఫలితాలలో ఖమ్మం ఆర్జేసి కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి మూడు, నాలుగు ర్యాంక్ లను సాధించారు.కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎం.పి.సి చదువుతున్న యు. హరిక 465/470మార్కులతో రాష్ట్ర స్థాయి మూడవ ర్యాంకు,హెచ్.కార్తికేయ 464/470 మార్కులతో రాష్ట్ర స్థాయి నాల్గవ ర్యాంక్ సాధించి తమ సత్తా చాటారు.కాగా రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన తమవిద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ర్యాంక్ లుసాధించటం గర్వకారణం అన్నారు.గతంలో కూడా తమ విద్యార్థులు పలు ర్యాంకులు సాధించినట్లు తెలిపారు.దీనికి క్రమశిక్షణ, నిబద్ధత తో కూడిన తమ విద్యా బోదనే కారణమని వివరించారు.దీనిని కొనసాగించేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించామని తెలిపారు.ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.లింగయ్య, ఇంటర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.లక్ష్మీ పతి,ఇంచార్జీ టి. ఉపేందర్,వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారమయ్యేంత వరకూ అండగా ఉంటాం

### పంచాయతీ కార్మికులకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామ సహాయం మాధవరెడ్డి భరోసా



**తిరుమలాయపాలెం, జూలై 7 (మనం న్యూస్) :** పంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు పూర్తిగా అండదండగా ఉంటామని, సమ్మె విజయవంతానికి తమ వంతు కృషి చేస్తామని కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలుప రామ సహాయం మాధవరెడ్డి పేర్కొన్నారు. స్థానిక తిరుమలాయపాలెం మండలం గజ్జల వెంకటయ్య భవనం ముందు గ్రామపంచాయతీ వర్కర్లు చేపట్టిన దీక్షకు రెండో రోజు శుక్రవారం ఆమె సంఘీభావం తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కార్మికులు కోరేవి న్యాయమైనవని, వీటిని వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమ్మెకు ప్రజా సంఘాల జిల్లా నాయకులు షేక్ బసిరుద్దీన్ రైతు సంఘం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు కేవీపీఎస్ జిల్లా నాయకులు కొమ్ము శ్రీనివాస్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంగిరేకుల నరసయ్య సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి వసుపొంగు వీరన్న అధ్యక్షతన జరిగిన సభలో పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల కార్యదర్శి దాసరి మహేందర్, రైతు సంఘం నాయకులు నాగేశ్వరరావు, బింగి రమేష్, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి, డివైఎఫ్ఐ నాయకులు ఉమేష్, కొమ్ము నాగేశ్వరరావు పాటుగా గ్రామపంచాయతీ వర్కర్ అసోసియేషన్ అధ్యక్షులు మహమ్మద్ పాషా కార్యదర్శి షేక్ బషీర్ మాచర్ల శ్రీను జిల్లా ఉప్పలయ్య సుంచు ఎల్లయ్య బేతమల్ల మదార్ కొమ్ము రవి బాబు ఎం పుల్లయ్య కే బిక్షం ఎం సంగయ్య రాము గురవయ్య మట్టే వెంకన్న టీ గోపి మామిడాల ప్రసాద్ రావిండ్ల సుధా బండ్ల నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# గుడ్ మార్నింగ్ పాలేరు

### ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి











**కూసుమంచి ,జులై 7 ( మనం న్యూస్ ) :** టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి మరియు కేంద్ర మాజీ మంత్రివర్యులు రేణుకా చౌదరి ఆదేశాలతో, రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ఆధ్వర్యంలో ,కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను, కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చాక అమలు చెయ్యబోయే సంక్షేమ పథకాలను, రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్ లోని అంశాలను ,గడప గడప కు తెలియచెయ్యాటం కొరకు గుడ్ మార్నింగ్ పాలేరు అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు, ఈ కార్యక్రమము లో భాగం గా కూసుమంచి మండల కేంద్రం లో ఉన్న వ్యాపార సముదయాలు, కూరగాయలు పండ్ల దుకానాలు, టీ సెంటర్ లు, టిఫిన్ సెంటర్ లు, కిరాణా దుకానాలు మరియు అన్ని వర్గాల ప్రజలను కలిసి మోడీ ,కెసిఆర్ ప్రభుత్వాల మోసపూరీత హామీలను, కాంగ్రెస్ ప్రభుత్వాలు వచ్చాక అమలు చెయ్యబోయే అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ ని అధికారం లోకి తేవాలని విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సొసైటీ వెంకన్న ,కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారు పల్లి శ్రీనివాస రావు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అద్దంకి చంద్రయ్య చారీ, అద్దంకి కోటయ్య చారీ,కిసాన్ సెల్ కూసుమంచి మండల ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య, కూసుమంచి మండల ఎస్సీ సెల్ నాయకుడు ఉల్లోజు తిరుమలేష్, ఉప్ప, దండుగుల నర్సయ్య పాల్గొన్నారు.

## గీత కార్మికుడికి టాటా ఇన్సూరెన్స్ సొమ్ము అందజేత



**తిరుమలాయపాలెం, జూలై 7 (మనం న్యూస్) :** పాతర్లపాడు గ్రామానికి చెందిన గమిని రామ్మూర్తి గారు పోస్ట్ ఆఫీస్ నందు 399 రూపాయలు లతో 10 లక్షల టాటా ఇన్సూరెన్స్ తీసుకున్నారు. ఆయన ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు తాటి చెట్టు మీద నుండి కిందపడి గాయపడ్డారు ఆయన ఖమ్మంలోని ఒక ప్రైవేట్ హాస్పటల్ నందు చికిత్స పొందినాడు అందుకు అయినా మెడికల్ ఖర్చులు 60000 రూపాయలు ఆయన టాటా ఇన్సూరెన్స్ కంపెనీ వారికి క్లెమ్ చేసుకోగా వారు మెడికల్ ఖర్చులను వారం రోజుల్లో పై సాంక్షన్ చేసినారు అట్టి సాంక్షన్ కాపీని ఖమ్మం నార్త్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ వై కోటేశ్వర్ ఆ గీత కార్మికుడికి అందజేసినారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం 399 రూపాయలకే ఉన్న 10 లక్షలు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని అందరూ సద్వినియోగం చేసుకోగలరని తెలిపారు అలాగే పోస్ట్ ఆఫీస్ లో కొత్తగా ప్రవేశపెట్టిన మహిళలకు మహిళా సమాన్ సేవింగ్ సర్టిఫికెట్ గ్రామీణ ప్రాంత ప్రజలకు రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ గురించి తెలిపి ఇట్టి అవకాశాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఈ సమావేశంలో సబ్ పోస్ట్ మాస్టర్లు శంకర్ రావు గారు, రామకోటేశ్వర రావు గారు, కైలక్ష్మయ్య గారు, బ్రాంచ్ పోస్ట్ మాస్టర్లు మధు, నవీన్ పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త వడ్డూరి శ్రీను ను పరామర్శించిన మాధవీ రెడ్డి



**తిరుమలయపాలెం, జులై 7(మనం న్యూస్) :** తిరవములాయపాలెం గ్రామానికి చెందిన వడ్డూరి శ్రీను ప్రమాధానికి గురి కావడం తో కాలు ఫ్రాక్చర్ అయిన విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు శ్రీమతి రామసహాయం మాధవీ రెడ్డి శుక్రవారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు, మాధవీ రెడ్డి వెంట ఖమ్మం జిల్లా ఎస్సి సెల్ ఉపాధ్యక్షుడు నీరుడు లాజర్, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కిసాన్ సెల్ మండల ఉపాధ్యక్షుడు బత్తుల అంజయ్య, ఎస్సి సెల్ కూసుమంచి మండల నాయకుడు ఉల్లోజు తిరుమలేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి చంద్రయ్య చారి తదితరులు ఉన్నారు.

## ఆలేటి వెంకటేశ్వర్లు ను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు మాధవీ రెడ్డి



**కూసుమంచి ,జులై 7 ( మనం న్యూస్ ) :**పాలేరు నియోజకవర్గం గట్టుసింగారం గ్రామానికి చెందిన , కూసుమంచి మండల కాంగ్రెస్ నాయకుడు ఆలేటి రాంబాబు సోదరుడు ,ఆలేటి వెంకటేశ్వర్లు అనారోగ్యం తో బాధపడుతున్నాడు , విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామసహాయం మాధవీ రెడ్డి గట్టుసింగారం వెళ్లి వెంకటేశ్వర్లు ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితి ని అడిగి తెలుసుకున్నారు ,మాధవీ రెడ్డి తో మండల కాంగ్రెస్ నాయకుడు ఆలేటి రాంబాబు, కూసుమంచి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బండారుపల్లి శ్రీనివాస రావు, కూసుమంచి మండల ఎస్సీ సెల్ నాయకుడు ఉల్లోజు తిరుమలేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అద్దంకి చంద్రయ్య చారి ,తదితరులు ఉన్నారు.

## గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలి



**కూసుమంచి, జులై 7 ( మనం న్యూస్):** కారోబార్, బిల్ కలెక్టర్లను పంచాయతీ సహాయ కార్యదర్శిగా నియమించాలి అని ఏ ఐ ఎఫ్ టి యు. తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు , ఐ వెంకన్న, కూసుమంచి మండల అధ్యక్షులు కొమ్ము అశోక్ , ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .గ్రామ పంచాయతీ సిబ్బంది సమ్మె రెండవ రోజు సందర్భంగా, కూసుమంచి కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె శిబిరాన్ని ఏఐఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు, ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ.వెంకన్న. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ పాలేరు డివిజన్ కార్యదర్శి బజ్జూరి వెంకట్రామిరెడ్డి, ఇఫ్ట్. జిల్లా నాయకులు కే మధు ,గోపి రవి ,అఖిల భారత రైతు కూలీ సంఘ ా మండల కార్యదర్శి చెరుకుపల్లి వీరయ్య, బీఎస్పీ ఖమ్మం జిల్లా నాయకులు అల్లిక వెంకటేశ్వర్లు, చెరుకుపల్లి నాగేశ్వరరావు ,ఉపేంద్ర సాహూ. పి సి వీరస్వామి.ఐటీయూసీ . జేఏసీ ఖమ్మం జిల్లా , కన్వీనర్ పిట్టల మల్లయ్య, సిఐటియు గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా నాయకులు నాగేశ్వరరావు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర మహిళా సంఘాల నాయకురాలు రామ సహాయము మాధవరెడ్డి , ప్రజాపంథానాయకులు సివై పుల్లయ్య. రైతు నాయకులు మారుతి మల్లయ్య, ఇఫ్ట్ నాయకులు రాందాస్, హాజరై తమ సంఘీభావం తెలిపినారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అనేక సంవత్సరములుగా వెట్టిచాకిరి చేయుచున్న గ్రామపంచాయతీ సిబ్బందికి కనీస వేతనాలు అమలు చేయడం , లేదని విమర్శించినారు, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. సమ్మెలో తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు ,కూసుమంచి మండల అధ్యక్షులు కొమ్ము అశోక్. అధ్యక్షులు కొరట్ల గణేష్ కూసుమంచి మండల ప్రధాన కార్యదర్శి జంగిలి వెంకట్ నారాయణ, నలగాటి ప్రవీణ్, భూఖ్య రమేష్, కలకొండ గాంధీ ,ఆరే శ్రీనివాస్, పిట్టల వీరయ్య ,ఆసాల వీరబాబు, కనుక అది మూర్తి ,శీలం రమేష్ గోపి, నలగాటి ఉపేందర్ ,గోపి బిక్షం ,సైదులు ,వెంకటేశ్వర్లు. కిన్నెర కమలమ్మ. కందుల మంగమ్మ , దాట్ల ఎల్లమ్మ ,పిట్టల మహాలక్ష్మి ,దుంపల శాంతమ్మ, రెంటాల అశోక్ ,మడికంటి నాగన్న, షర్తు ఎల్లయ్య ,గుగులోతు శ్రీకాంత్ ,పులిపాటి నాగేశ్వరరావు, కానుగులో ఉప్పయ్య ,గణపారపు సత్యనారాయణ ,తుడుం రమేష్ ,41 తీలపంచాయితీల నుండి కార్మికులు పాల్గొన్నారు.

# 100 పడకల ఆసుపత్రి, ఇండోర్ స్టేడియం నిర్మాణ పనులను పరిశీలించిన జడ్పీ చైర్మన్



**మధిర,జూలై7(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు మధిర మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వంద పడకల ఆసుపత్రిని, ఇండోర్ స్టేడియం నిర్మాణం పనులను అధికారు ప్రజా ప్రతినిధులతో కలిసి జడ్పీ చైర్మన్ లింగాల కమల రాజు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో మాటలకే పరిమితమై అభివృద్ధి కుంటుపడింది అని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మధురలో అభివృద్ధి పరుగులు పెడుతుందని దానిలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆస్పత్రి, ఇండోర్ స్టేడియం వేగవంతంగా పనులు జరుగుతున్నాయని త్వరలోనే పనులను పూర్తి చేసుకుని ప్రారంభించడం జరుగుతుందని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, అధికారులు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు తెలిపిన సిపిఐ



**మధిర,జులై 7 (మనం న్యూస్)::** గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించి వారి శ్రమను గౌరవించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిస్కారం కోరుతూ గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్స్ జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మండల రెవెన్యూ కార్యాలయం ఎదుటఏర్పాటు చేసిన నిరసన శిభిరాన్ని శుక్రవారం సిపిఐ బృందం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు,ఏఐటియుసి మండల నాయకులు వుట్ల రామకృష్ణ,సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు శిలువేరు శ్రీనివాసరావు,అప్పారావు,తదితరులు పాల్గొన్నారు.



# గన్నవరం లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో దండోరా జెండా ఆవిష్కరణ

**వైరా, జులై 07(మనం న్యూస్ ):** గన్నవరం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మరియు ఎం ఎస్ పి గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామ అధ్యక్షులు కారుమంచి సురేష్ గన్నవరం గ్రామంలో ఘనంగా ఎమ్మార్పీఎస్ పుట్టినరోజు కార్యక్రమాన్ని దండోరా జెండాను ఎగరవేశారుఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తరతరాల నుండి మాదిగజాతికి అన్యాయం జరుగుతుందని, జాతి అన్ని రంగాల్లో వెనకబడిపోయిందని, మాదిగ జాతి కిజరుగుతున్న అన్యాయాన్ని చూసి చెలించి పోయి పుట్టింది దండోరా ఉద్యమం మాదిగ జాతి నీ అన్ని రంగాల్లో విజయం వైపు నడిపించడం కోసం గ్రామస్థాయిలో మందకృష్ణ మాదిగ మాదిగ జాతి హక్కుల సాధన కోసం ఎటువంటి త్యాగానికైనా జాతి బిడ్డలు సిద్ధపడాలని జాతిని ఏకతాటి మీదగా తీసుకురావడానికి ప్రతి ఒక్కరం కంకణం కట్టుకొని పనిచేయాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు కారుమంచి సుధాకర్, వైరా మండలం ఎం ఎస్ పి కోఆర్డినేటర్ కారుమంచి యాకోబ్, విహెచ్పిఎస్ రాష్ట్ర నాయకులు కారుమంచి వెంకన్న,ఎమ్మెస్పీ గౌరవ సలహాదారి కారుమంచి చంటి, బాబురావు, ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి కారుమంచి ప్రభాకర్ రావు, వ్యవసాయ కార్మిక సంఘం వైరా మండల నాయకులు కారుమంచి జయరావు, ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కారుమంచి మల్లయ్య, కారుమంచి శీను, జనసేన నాయకులు కారుమంచి సురేష్, బలవంతపు కృష్ణయ్య,కారుమంచి కరుణాకర్ రావు, తడకమల్ల ఇస్సాకు, తడికమల్ల యశోద, తదితరులు పాల్గొన్నారు

# పలు చోట్ల డ్రైడే



**మధిర,జూలై7(మనం న్యూస్):** జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ తరపున పిహెచ్సి దెందుకూరు వైద్యులు డా పృధ్వి ఆధ్వర్యంలో మండలంలో గ్రామాల్లో పట్టణంలో వివిధ పారామెడికల్ సిబ్బంది ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ వర్షాలు పడే సీజన్ కనుక సీజనల్ వ్యాదులు ప్రభలకుండా దోమలు కుట్ట కుండా, దోమలు పుట్ట కుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అని వివరిస్తూ వ్యక్తిగత పరి శుభ్రత, పరిసరాల పారిశుద్ధ్యం గురించి వివరిస్తూ అవసరం అయినా వారికే చిరు వ్యా దులకు చికిత్స చేస్తూ ప్రజలను చైతన్య పరిచిన ఆరోగ్య సిబ్బంది. పిహెచ్సి పరిధిలో ఆరు సబ్ సెంటర్స్ ఖమ్మంపాడు , దెందుకూరు, మహదేవపురం, మడుపల్లి, మధిర -1,మధిర -2 సబ్ సెంటర్స్ పరిధిలో ఆరోగ్యసిబ్బంది పిహెచ్ఎన్ పద్మావతి, హెచ్ఇఓ ఎస్ గోవింద్, హెచ్ఎస్ సుబ్బులక్ష్మి, హెచ్వి బి కౌసల్య, హెచ్ఎస్ లంకా కొండయ్య, యంఎల్ హెచ్ పి లు భార్గవి ఐశ్వర్య అఖిలతో పాటు ఎఎన్ఎమ్ లు జయమ్మ, విజయకుమారి, భారతి, వై లక్ష్మి ,డి లీలా, రాజేశ్వరి ,విజయ, సునీలా, నాగమణి, అరుణ , జె విజయలక్ష్మి, హెచ్ఎ లు గుర్రం శ్రీను, నాగేశ్వరావు ,ఆయా ప్రాంత ఆశ కార్యకర్తలు జిపి సిబ్బంది పాల్గొన్నారు.

# రెండవ రోజుకు గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె

## - మద్దతు తెలుపుతున్న పలు పార్టీలు, సంఘాలు



**ఏన్కూరు, జూలై 7(మనం న్యూస్):** తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న రాష్ట్రవ్యాప్త సమ్మె శుక్రవారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. దీంతో గ్రామపంచాయతీ కార్మికులకు పలు సంఘాలు, పార్టీల నాయకులు తమ మద్దతు ప్రకటించి, సంఘీభావం తెలుపుతున్నాయి. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ పార్టీ మండల కార్యదర్శి జాగర్లమూడి రంజిత్ కుమార్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య శివ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేసి వారికి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జీవో నెంబర్ 51ను రద్దు చేసి శ్రమ దోపిడీని అరికట్టాలని కోరారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాటం కొనసాగించాలని, ఈ పోరాటంలో కార్మికులకు అండగా ఉంటామని, ఎలాంటి బెదిరింపులకు భయపడకుండా పోరాటం కొనసాగించడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అమరనేని వీరభద్రం, నాయకులు నర్సింహారావు, శ్రీను, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సభ్యులు గూడూరు గాంధీ, ముత్యాలరావు, ఏర్పుల రాములు, నెల్లూరు బిక్షమయ్య, కొరకొప్పుల కమలమ్మ, పూర్ణకంటి కోటేశ్వరరావు, గొడ్ల కాటయ్య, అలవాల మురారి, షేక్ సలీమా, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టను ఖండిస్తూ సిపిఐ ధర్నా



**మధిర,జూలై7(మనం న్యూస్):** సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు అక్రమ అరెస్టుకు నిరసనగా సిపిఐ మధిర మండల పట్టణ కమిటీల ఆధ్వర్యంలో ఆర్వి కాంప్లెక్స్ దగ్గర ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో బెజవాడ రవి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర విభజన చట్టంలో భాగంగా మనకు రావలసిన బయ్యారం ఉక్కు కర్మాగారం ఏర్పాటు, ఖాజిపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ ఏర్పాటు, ఇంకా అనేకం తెలంగాణా ప్రజలకు, నిరుద్యోగ యువతకు ఉపగపడే వాటిని తొమ్మిది సంవత్సరాలనుండి ఇదిగో అదిగో అని కల్ల బొల్లి కబుర్లు చెబుతూ తెలంగాణా ప్రజలను మోసం చేస్తున్నాడని చెప్పి నిరసనలు తెలియజేయటానికి వరంగల్ వెళుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు ని అరెస్ట్ చేయడం ప్రశ్నించే గొంతుకను నొక్కడమేనని విమర్శించారు.శనివారం వరంగల్ లో తెలంగాణా ప్రజల అకాంక్ష లను నెరవేర్చలేని నరేంద్ర మోడీ పర్యటనను తెలంగాణా ప్రజలందరూ వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ మధిర మండల కార్యదర్శి ఊట్ల కొండలరావు, జిల్లా సమితి సభ్యులు మడుపల్లి లక్ష్మణ్, రైతు సంఘం మండల అధ్యక్షులు పంగా శేషగిరి, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి చెరుకూరి వెంకటేశ్వరరావు, ఊట్ల రామకృష్ణ, మధిర మండల పట్టణ నాయకులు మంగళగిరి రామానుజం, సిరివేరు శ్రీను, జల్లా బ్రమ్మం, ఎస్.కె కొండా సాహెబ్, బుల్లి రావు,నాయకర్,ఆటో యూనియన్ నాయకులు భద్రం పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**ఎర్రుపాలెం,జూలై7(మనం న్యూస్):** మండల పరిధిలోని మేనవోలు గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణం కొరకు ఎస్డిఎఫ్ నిధులు కింద 10 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. ఈ నిధులతో సిసి రోడ్ నిర్మించేందుకు ప్రజా ప్రతినిధులు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, ఎంపీపీ దేవరకొండ శిరీష , వైస్ ఎంపీపీ సూరనేని రామ కోటేశ్వరరావు , స్థానిక ఎంపీటీసీ కుడుముల మల్లికార్జున్ రెడ్డి ,పెద్ద గోపవరం ఎంపీటీసీ సగ్గుర్తి కిషోర్ బాబు , సొసైటీ చైర్మన్ కుడుముల రెడ్డి , రైతు సమన్వయ సమితి జిల్లా కమిటీ సభ్యురాలు రామసేటి సుజాత , గ్రామ మండల కార్యదర్శి ఎన్నం శ్రీనివాస్ రెడ్డి , శాఖ అధ్యక్షులు తోట శ్రీనివాసరావు , రావుశెట్టి రామకృష్ణ , మధిర ఏఎంసి మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఏఎంసీ మాజీ డైరెక్టర్ షేక్ హుస్సేన్ , స్టాలిన్ , దేవరకొండ చిరంజీవి పాల్గొన్నారు. 10 లక్షల రూపాయలతో ఎస్డిఎఫ్ నిధులు కింద మంజూరు అయిన సిసి రోడ్లకు శంకుస్థాపన చేసినారు.

# ఘనంగా మందాకృష్ణ మాదిగ పుట్టినరోజు వేడుకలు

**కల్లూరు టౌన్, జూలై 7(మనం న్యూస్):** చిన్నపిల్లల గుండె జబ్బులు కై పోరాటం చేసిన మహానేత, వికలాంగుల పెన్షన్ కోసం పోరాడి కొట్లాడి తెప్పించిన ఘనుడు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఆయా ప్రభుత్వాలను గడగడలాడించిన ఉద్యమ నాయకుడు, ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాది పుట్టినరోజు వేడుకలు శుక్రవారం కల్లూరు పట్టణ పరిధిలో నిర్వహించినారు ఈ కార్యక్రమానికి శాంతినగర్ వాసులు , మండల ఎంఆర్పిఎస్





నాయకులు పాల్గొని ఎంఆర్పిఎస్ జండా ఎగరవేసి కేక్ కట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో బహుజన రాజ్యాధికారం రావాలని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు ముందుండాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఈ కార్యక్రమంలోని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎన్ కోటేశ్వరరావు, బొ క్క వెంకటేశ్వర్లు ,పరిగడుపు రాము, ఖమ్మంపాటి పుల్లారావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సురేష్, నల్లగట్ల వేణు, వెంకటేశ్వర్లు ,నవీన్ సుందర్ రావు, లక్ష్మణ్, కోరకొప్పు ప్రసాద్ నాగేశ్వరరావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, అద్దంకి అనిల్, గొడ్ల రాంబాబు, తేలూరి కృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో దంపతులు దుర్మరణం

## చిన్నారికి తీవ్ర గాయాలు

**మధిర, జూలై 7(మనం న్యూస్ ):**మధిరకు చెందిన రాధాకృష్ణ,ఏపికి చెందిన లీలారాణి ఐదేళ్ల క్రితం ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. వీరికి నాలుగేళ్ల కుమార్తె లక్ష్మీకార్తీక ఉంది. అంతా బాగుందన్న క్రమంలో గురువారం సుమారు సాయంత్రం ఆరు గంటల సమయంలో జగ్గయ్యపేట మండలం వేదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికి వెళ్లగా చిల్లకల్లు సమీపంలో వీరు



ప్రయాణిస్తున్న బైక్ ను వెనకనుండి ఓ ట్యాంకర్ ఢీ కొనడంతో భార్యాభర్తలు ఇద్దరూ చనిపోయారు. చిన్నారి తీవ్ర గాయాలతో ప్రాణాపాయ స్థితి నుండి బయటపడింది. మధిర పట్నంలో అందరితో కలిసి మెలిసి నవ్వుతూ ఉండే రామకృష్ణ దంపతుల మృతి తో పట్టణంలో విషాదఛాయలు అలుముకున్నాయి .వారి మృతికి పలువురు సంతాపాన్ని తెలియజేశారు.

# సిసి రోడ్డు వేయాలని మహిళలు ఆందోళన

**ఏన్కూరు, జూలై 7(మనం న్యూస్):** తమ బజారుకు సిసి రోడ్డు వేయాలని మహిళలు ఆందోళన చేశారు. శుక్రవారం మండల పరిధిలోని తరాత కలింగన్నపేట గ్రామానికి చెందిన మహిళలు మండల కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. గ్రామంలోని బండారు వారి



బజారు బురదమయంగా మారి, నడవడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో నెలలుగా వీధి దీపాలు వెలగడం లేదని, వీధి దీపాలు వేయమని అధికారులను వేడుకుంటున్నా పట్టించుకోవడం లేదని వాపోయారు. ఆ వీదిలో డ్రైనేజీ సౌకర్యం లేకపోవడంతో రోడ్డంతా మురుగు మయమై దుర్వాసన వస్తుందని. ఈ విషయమే అనేకసార్లు ఎమ్మెల్యే, పంచాయతీ సర్పంచ్, కార్యదర్శులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోయిందన్నారు. తమ సమస్యలను ఎలాగైనా పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవోను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవ్వూరి నాగేశ్వరరావు, మహిళలు రజిని, చంద్రకళ, ధనమ్మ, సరస్వతి, రాజేశ్వరి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరికీ రుణమాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలి

## ఏపీజీవీబీ బ్యాంకు వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా

**తిరుమలాయపాలెం, జూలై 7 (మనం న్యూస్) :** రైతులందరికీ బ్యాంకు లోన్లు రుణమాఫీ చేయాలని కొత్త రుణాలు ఇవ్వాలని రైతుల డబ్బులను హోల్ లో పెట్టొద్దని తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో ఏపీజీవీబీ డీసీజీబీ బ్యాంకుల ముందు పెద్ద ఎత్తున ధర్నా ధర్నాలో పాల్గొన్నారు. రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు తిరుమలాయపాలెం మండల కేంద్రంలో మండలంలో రైతులందరికీ రుణమాఫీ చేయాలని రైతుల డబ్బులను హోల్ లో పెట్టొద్దని కొత్తగా క్రాప్ లోన్లు ఇవ్వాలని కోరుతూ తిరుమలాయపాలెం మండల కేంద్రంలో ఏపీజీవీబీ బ్యాంకుల ముందు రైతుల పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు ఈ యొక్క ధర్నాలు ఉద్దేశించి తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గొడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులందరూ రుణమాఫీ కోసం ఎదురుచూస్తున్న ఈ ప్రభుత్వం పట్టించుకోవటం లేదని రుణమాఫీ కాకపోగా అధిక వడ్డీలతో నడ్డి విరుస్తున్నారని వెంటనే రుణమాఫీ చేయాలని అట్లాగే వ్యవసాయ సీజన్ కావస్తున్న కొత్త లోన్లు ఇవ్వటం లేదని రైతులో పాత అప్పుల పేరు మీద ఫోన్లో పెట్టడం వల్ల రైతు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెంటనే ఒక సమస్యలు పరిష్కరించాలని లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన



నిర్మించాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు రైతు రుణమాఫీ కాక రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకునే నాధుడే లేదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు ఈ యొక్క కార్యక్రమంలో రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తుళ్లూరి నాగేశ్వరరావు బింగి రమేష్ వేకినాటి వెంకట్రావు మద్దినేని వెంకటేశ్వర్లు మద్దిలేని శ్రీనివాసరావు సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను నాగాటి సురేష్ వశిపొంగు వీరన్న దాసరి మహేందర్ డివైఎఫ్ఐ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అంగిరేకుల నరసయ్య వల్లపు కోటయ్య లింగంపల్లి వీరస్వామి పాల్గొన్నారు

# పార్లమెంట్ భవనాన్ని సందర్శించిన జిల్లా ప్రజా ప్రతినిధులు

**తిరుమలాయపాలెం, జూలై 7 (మనం న్యూస్) :** ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ఆదేశాల మేరకు పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఢిల్లీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అధ్యయనం చేసి, నూతన పార్లమెంటు భవనంను సందర్శించారు, ఈ కార్యక్రమంలో పార్లమెంట్



సభ్యులు నామ నాగేశ్వరరావు, డిసిసిబి డైరెక్టర్ ఇంటూరి శేఖర్, జడ్పిటిసి ఇంటూరి బేబీ శేఖర్, బిఆర్ఎస్ కూసుమంచి మండల పార్టీ అధ్యక్షులు వేముల వీరయ్య రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ , ఎంపిపి బెల్లం ఉమా,జడ్పీటీసీ వరప్రసాద్ తిరుమలాయపాలెం మండల అధ్యక్షులు భాషబోయిన వీరన్న ఖమ్మం జిల్లా జెడ్పీ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి రేణుబాబు, సుడా సంజీవరెడ్డి ఖమ్మం జిల్లా ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

# జిపి కార్మికులకు సంపూర్ణ మద్దతు తెలిపిన న్యూడెమోక్రసీ

**తిరుమలాయపాలెం, జూలై 7 (మనం న్యూస్) :** తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జి పి.కార్మికుల సమ్మె శిబిరంను సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ మద్దతు తెలియజేస్తూంది ఈ సందర్భంగా న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి వారికి వేతనం పెంచి పర్మినెంట్ చేయాలని ఉద్యోగ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిపి కార్మికుల్ని గవర్నమెంట్ ఉద్యోగులుగా గుర్తించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని జీవో నెంబర్ 60 ప్రకారం సఫాయి కార్మికులకు 15600, కారోబార్, బిల్ కలెక్టర్, ట్రాక్టర్ డ్రైవర్లకు 19,600 వేతనం పెంచి, పిఎఫ్ ఈఎస్ఐ చట్టాలను వర్తింపజేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ తిరుమలాయలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ పాల్గొని ప్రసంగిస్తూ పంచాయతి కార్మికులకు ప్రమాద భీమా 10 లక్షలు సాధారణ మరణానికి ఐదు లక్షలు, బట్టలు, చెప్పులు, ఆయిల్, సబ్బులు, పరికరాలు ఇవ్వాలని, నరేంద్ర



మోడీ తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీ తీర్మానం చేయాలని కార్మికులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం ఉండాలని తక్షణమే గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేంతవరకు సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకులు పేరాల శ్రీకాంత్ మండల నాయకులు దారమల్లా శంకర్, రామనబోయిన శ్రీను,్జ.మల్లయ్య, లింగరాజు తదితరులు పాల్గొన్నారు

# వైయస్ఆర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఈనెల 8న శనివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని పలు ప్రాంతాల్లో వేడుకలను నిర్వహించనున్నట్లు పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇంఛార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి శు క్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ వేడుకల్లో ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారన్నారు. ఖమ్మం నగరంలోని ధంసలాపురం, రాపర్తినగర్ ప్రాంతాల్లోని వైయస్ఆర్ విగ్రహాలకు, బూర్గంపాడు మండలం సారపాకలోని వైయస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారని తెలిపారు. అదేవిధంగా వైరాలో జయంతి వేడుకల సందర్భంగా బైక్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేయాలని దయాకర్ రెడ్డి కోరారు.

# 9న నెల నెల వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

**నేలకొండపల్లి, జూలై 7(మనం న్యూస్) :** ఈనెల 9న ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయం రావెళ్ల సత్యనారాయణ భవనంలో నూతక్కి గంగాధర సేవ కమిటీ ఆధ్వర్యంలో జరుగు నెల నెల వైద్య శిబిరాన్ని నేలకొండపల్లి మండలంతో పాటు పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సేవా కమిటీ నిర్వాహకులు ఏటుకూరి రామారావు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైద్య శిబిరంలో డాక్టర్ కొల్లి అనుదీప్ ఎండి (జనరల్ మెడిసిన్) గుడిపూడి రాజేష్ ఎంబిబిఎస్ (చెవి, ముక్కు, గొంతు వైద్య నిపుణులు), ఖమ్మం శరత్ మాక్స్ విజన్ సూపర్ స్పెషాలిటీ కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వైద్య శిబిరం ఉదయం 6 గంటల నుండి 10 గంటల వరకు ఉంటుందని తెలిపారు. నూతక్కి గంగాధర సేవ కమిటీ నిర్వాహకులు గుడవర్తి నాగేశ్వరరావు, కేవీ రామిరెడ్డి, కట్టెకోల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**దమ్మపేట, జూలై 7 (మనం న్యూస్) :** దమ్మపేటగ్రామపంచాయతీ కార్మికుల సమ్మె రెండో రోజు జరిగింది. జేఏసీ నాయకులు యార్లగడ్డ భాస్కరరావు .పిట్ల అర్జున్. మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంచాయతీ కార్మికులు బలపెట్టిన సమ్మె రెండవ రోజుకు చేరుతుందని రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరితో సమ్మె చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అనేక తపాలుగా ప్రభుత్వానికి విన్నవించుకున్న పట్టించుకోక సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పంచాయతీ కార్మికుల న్యాయమైన హక్కులను సాధించే వరకు జేఏసీ నాయకత్వం పోరాడుతుందని తెలంగాణ ప్రభుత్వం పంచాయతీ కార్మికుల పైన నిర్బంధాలను నిరంకుషాన్ని ప్రదర్శిస్తుందని కార్మికులు కు వేతనాన్ని 24 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని ఆరోగ్య భద్రత కల్పించాలని మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని జీవో నెంబర్ 60 ని అమలు చేయాలని తెలంగాణ రాష్ట్రంలో సుమారు 12600 గ్రామపంచాయతీలు ఉన్నాయని సుమారు 60 వేల పైచిలుకు కార్మికులు ప్రజలకు సేవ చేస్తున్నారని అరాకోర వేతనాలు ఇచ్చి వారిని అర్ధా ఆకలితో మాడుస్తున్నారని ఆకాశానంటుతున్న ధరలను దృష్టిలో ఉంచుకొని మాకు వేతన సవరణ చేయాలని ఒకపక్క నరేంద్ర మోడీ కార్మిక చట్టాలను కాల రాయాలని చూస్తున్నారని కార్మికులను బానిసలుగా



చేయాలని నరేంద్ర మోడీ ఆటలు సాగనివ్వని రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో నరేంద్ర మోడీని ఇంటికి పంపించడం ఖాయమని కార్మిక శక్తి నిరూపిస్తామని రాష్ట్ర ప్రభుత్వా కూడా కార్మికులు పట్ల నిరంకుశ ధోరణి విడనాడకపోతే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇంటికి సాగనంపటం ఖాయమని తక్షణం పంచాయతీ కార్మికులు అందర్నీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వారికి .టిఎ.డిఎలు .అమలు చేయాలని ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ సుంకుపాక ధర్మ పెంకి ప్రభాకర్ గొర్రెపాటి బసవయ్య సింగ్ బాబు మహేష్ జయలక్ష్మి నరసమ్మ ధర్మారావు 31 గ్రామపంచాయతీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు

# దమ్మపేట అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

**దమ్మపేట, జూలై 7 (మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీశ్రీశ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి మరియు వాసవి కన్యకా పరమేశ్వరి మాతకు మహిళా భక్తులచే ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ ఈరోజు ఆలయంలో అమ్మవార్లకు వడి నింపే కార్యక్రమం జరిగిందని



దీనికిగాను ప్రత్యేకంగా అమ్మవార్లను అలంకరించి తీ రొక్క పూలతో అలంకరించి పూజలు నిర్వహించడం జరిగిందని వారు తెలియజేశారు అదేవిధంగా అయ్యప్ప స్వామి ఆలయ కమిటీ చైర్మన్ వసుమర్తి రామభద్రరావు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రతి శుక్రవారం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రతి ఒక్క భక్తులు అయ్యప్ప స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మహిళా భక్తులు తదితరులు పాల్గొన్నారు

# చెక్కులు వద్దు ఉద్యోగాలు కావాలి

**దమ్మపేట, జూలై 7 (మనం న్యూస్) :**దమ్మపేట మండలం గిరిజన సహకార సంస్థ లో కొన్ని సంవత్సరాల నుండి విధులు నిర్వహిస్తూ చనిపోయిన కుటుంబాలు 124 కాగా, ఇందులో 30 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు ఈ సందర్భంగా అనర్హులుగా గుర్తించిన కుటుంబాలు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 30 మంది కుటుంబాలను అనర్హులు ఎందుకు గుర్తించారు అని వారు ప్రశ్నించారు కాగా మిగతా 64 మంది కుటుంబాలకు ఎక్స్‌గ్రాషియా క్రింద ఒక్కో కుటుంబాలకు.15000, 25000. వేల రూపాయలు చెక్కులు రూపంలో మంజూరు చేసారు ఆయా బాధిత కుటుంబాలు 64 మంది ఆయా డివిజన్ పరిధిలో మేనేజర్లను కలిసి మాకు చెక్కులువద్దు ఉద్యోగాలు కావాలి అని వినతి పత్రాలు అందజేశారు సందర్భంగా వారు మాట్లాడుతూ కారుణ్య నియామకాలద్వారా చేపట్టిన తర్వాత ఉద్యోగాలు భర్తీ చేస్తామని 2008. జిఓ పాస్ చేసారు 1994 వ సంవత్సరాము నుండి చనిపోయిన కుటుంబాలకు ఇంతవరకు ఉద్యోగాలు ఇవ్వలేదు. భద్రాచలం, మహబూబాబాద్ ఎల్లందు ఉటున్నారు. డివిజన్ పరిధిలో వున్నా కుటుంబాలు, శిశు శాఖ మంత్రివర్యులు. సత్యవతి రాతోడ్ గారిని మర్యాదపూర్వకంగా కలసి వారి గోడును విన్నవించారు సత్యవతి రాతోడ్ స్పందించి చెక్కులు తీసుకొన్నారని స్పష్టం చేసారు కానీ బాధిత





కుటుంబాలు మాత్రం మేము చెక్కులు తీసుకోలేదు మాకు ఉద్యోగాలు కావాలి మేము ఆర్థికంగా చాలా ఇబ్బంది పడుతున్నాము తమ గోడును విన్నవించకొన్నారు అలాగే గిరిజన సహకార సంస్థ చైర్మన్. రామావత్ వాల్య నాయక్ ను కలసి వారు తమ బాధలను వ్యక్తం చేసారు వారు స్పందించి గిరిజన సహకార సంస్థ లో 120 ఉద్యోగాలు అవకాశాలు వున్నాయి పై అధికారులతో మాట్లాడి మీకు తగు న్యాయం చేస్తాను అని హామీ ఇచ్చారు అని వార్తలు చేశారు కానీ మాకు న్యాయం జరగని పక్షంలో 64 కుటుంబాలు సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశం లో. రొక్కల నవీన్. కైలాష్. రాములు వెంకటేష్ రవీంద్రబాబు. ప్రశాంత్. గంగాధర్ కమలాకర్ అయూబ్ అలీ. సాగర్. వెంకటేష్. అనిల్ బర్గీరావు పాల్గొన్నారు.

# రోడ్డు వేయించాలని ఎంఎల్‌ఏను డిమాండ్ చేసిన వగ్గేలా పూజ

**అశ్వారావుపేట టౌన్, జూలై 7(మనం న్యూస్) :** అశ్వారావుపేట మండలం గుమ్మడివల్లి పంచాయతీ కొత్తూరు గ్రామం లో గత రెండు సంవత్సరాలనుండి రోడ్డు లేక గ్రామ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే రోడ్డు వేయాలని కాంగ్రెస్ నాయకురాలు వగ్గెల పూజ డిమాండ్ చేశారు. ఈ విషయమై పలుమార్లు స్థానిక అధికారులకు, ప్రజా ప్రతినిధులకు తెలియపరిచిన కనీసం ఒక్క గుంత ను కూడా పుడ్చలేదని విమర్శించారు. వర్షాకాలం ని దృష్టిలో పెట్టుకుని అయినా కనీసం రోడ్డుకి మరమ్మత్తులు లేదా కొత్త రోడ్డు అయినా వేయించాలని ఎంఎల్‌ఏను డిమాండ్ చేశారు.





# సుబ్బయ్య ఆశయ సాధనకు ఉద్యమించాలిః సిపిఎం

**నేలకొండపల్లి, జూలై 7(మనం న్యూస్) :** సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు, మాజీ ఉపసర్పంచ్ అమరజీవి కొంగర సుబ్బయ్య ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త అంకితభావంతో ప్రజా సమస్యలపై ఉద్యమించాలని సిపిఐ(ఎం) జిల్లా గొడవర్తి నాగేశ్వరావు పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆరెగూడెం గ్రామంలో కొంగరసుబ్బయ్య రెండో వర్ధంతిని పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆయన స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కొంగరసుబ్బయ్య పార్టీ పట్ల అత్యంత విశ్వాసం, అంకితభావంతో పార్టీ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. గ్రామ ఉపసర్పంచిగా గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంతోపాటు రైతాంగ సమస్యల కోసం ఎనలేని సేవలందించారన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను విస్మరించి ఓట్ల రాజకీయం



చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీని ఐదేళ్లు గడుస్తున్న నేటికీ అమలు చేయకపోవడంతో తీసుకున్న అప్పుకి వడ్డీలు రెట్టింపు కావడంతో రైతాంగం తీవ్ర ఆందోళనకు గురవుతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, లేనియెడల ప్రజలందరిని సమీకరించి ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని అప్పుడే ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పరితపించే కొంగర సుబ్బయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, బండి రామ్మూర్తి, శాఖ కార్యదర్శి మీగడ లింగరాజు, కొంగర ఉపేందర్, శ్రీను, కాంగ్రెస్ నాయకులు వడ్డే జగన్, వివిధ పార్టీల నాయకులు, సుబ్బయ్య సతీమణి రంగమ్మ, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిపి కార్మికుల నిరవధిక సమ్మెకు పలువురు సంఘీభావం

## సమస్యలు పరిష్కరించే వరకు అండగా ఉంటాం

## సిపిఎం జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు

**నేలకొండపల్లి, జూలై 7(మనం న్యూస్):** గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిపి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక సమ్మెకు శుక్రవారం పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు నాయకులు తమ సంపూర్ణ సంఘీభావం తెలియజేశారు. మండల కేంద్రంలోని స్థానిక పొట్టి శ్రీరాములు సెంటర్లో గ్రామపంచాయతీ కార్మికుల వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరవధిక సమ్మె రెండో రోజుకు చేరింది. ఈ సమ్మె శిబిరాన్ని సిపిఐ(ఎం) జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కెవి రామిరెడ్డి, భూక్యకృష్ణ, పకిడికత్వ నాగేశ్వరరావు సందర్శించి సంపూర్ణ సంఘీభావం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా నాయకులు గొడవర్తి నాగేశ్వరరావు మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో, ప్రభుత్వ కార్యక్రమాలలో విశేషమైన సేవలు అందిస్తున్న జిపి కార్మికుల సమస్యల పట్ల ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదన్నారు. అనేక ఏళ్లుగా అరకొర వేతనాలతో వెట్టి చాకిరి చేస్తున్న వారి వేతనాలలో మార్పు లేకపోవడం దారుణమన్నారు. పెరిగిన నిత్యావసర సరుకుల ధరలతో ప్రభుత్వం చెల్లిస్తున్న వేతనాలు సరిపోక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం వారి న్యాయమైన సమస్యల పరిష్కారం కొరకు ఆలోచన చేయాలన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, ఎంపీటీసీ రేగూరి వాసవి, బచ్చలకూరి నాగరాజు, బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి అల్లిక వెంకటేశ్వరరావు, బీసీ వీరస్వామి, జిల్లా ఇన్చార్జి ఎన్నబోయిన రమేష్ తదితరులు సమ్మె శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలియజేశారు.



# ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళా ప్రారంభం

## సెప్టెంబర్ 23 వరకు నిర్వహణ

## ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలి : మంత్రి పువ్వాడ

**ఖమ్మం, జూలై 7(మనం బ్యూరో) :** సమాజంలో ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రమాద రహిత సమాజం నిర్మించాలంటే డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరి అనే ఉద్దేశంతో ఖమ్మం వి.డి.ఓ. స్ కాలనీ మంత్రి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాను శుక్రవారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ప్రారంభించారు. నేటి నుండి సెప్టెంబర్ 23వ తేదీ వరకు నిర్విరామంగా ఈ ప్రక్రియ కొనసాగుతుందని ఖమ్మం నియోజకవర్గ ప్రజలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని మంత్రి కోరారు. రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు తన్నీరు హరీష్ రావు సూచనలతో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ పంపిణీ ప్రక్రియను ప్రారంభించినట్లు తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఈ అవకాశం కల్పించాలని పువ్వాడ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ మేళాకు అయ్యే ఖర్చు ను పువ్వాడ ఫౌండేషన్ భరిస్తుందని మంత్రి స్పష్టం చేశారు. లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయటం చట్టరీత్యా నేరమని, ఆ జాగ్రత్త వల్ల వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని సూచించారు. సరైన అవగాహన లేకుండా వాహనాలు నడిపితే మనతో పాటు ఎదుట వారి ప్రాణాలను కూడా ప్రమాదంలో పడేసిన వారం అవుతామని అన్నారు. యువతను దృష్టిలో పెట్టుకొని ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ ఉచితంగా డ్రైవింగ్ లైసెన్స్ అందజేస్తున్నామన్నారు. లైసెన్స్ పొందటానికి అవసరమైన ఫీజు తానే చెల్లిస్తానని, ఎవరూ ఒక్క రూపాయి చెల్లించాల్సిన పని లేదని, ఖమ్మం నియోజకవర్గంలో అందరికీ లైసెన్సు ఉచితంగా అందజేస్తామన్నారు. ముందు లెర్నింగ్ లైసెన్స్ ఆతరువాత పర్మినెంట్ లైసెన్స్ అందజేస్తారని, ఇక్కడ స్లాట్ బుక్ చేసుకున్న అనంతరం రవాణా శాఖ కార్యాలయంలో ఫోటో దిగి, సంతకం చేసి మళ్ళీ మన క్యాంపు కార్యాలయంలో ఆయా లెర్నింగ్ లైసెన్స్ (ఎల్.ఎల్.ఆర్) పత్రం పొందాలని మంత్రి కోరారు. దీనితో పాటు ఇక్కడే (ఎల్ఎల్ఆర్) పొందిన యువతకు ప్రత్యేక శిక్షణ తరగతులు కూడా నిర్వహిస్తామన్నారు.



డ్రైవింగ్ పై పూర్తి అవగాహన తో పాటు ట్రాఫిక్ సిగ్నల్స్ పై యువతకు అవగాహన కల్పిస్తామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, డ్రైవింగ్ రూల్స్ తెలుసుకోవాల్సిన బాధ్యత మనకు ఉందన్నారు. రవాణా శాఖ మంత్రి గా బాధ్యతలు చేపట్టిన అనంతరం మంత్రికి మాత్రమే ఉండే అధికారంతో ఫాన్సీ నంబర్ లు కేటాయించే విధంగా ఉండేదని, కానీ ప్రభుత్వంకు వచ్చే ఆదాయంను దృష్టిలో ఉంచుకుని ఫాన్సీ నంబర్ ను బెడ్స్ ద్వారా నేరుగా ప్రజలకే అందిస్తున్నామని పేర్కొన్నారు. తద్వారా రవాణా శాఖకు గత ఏడాది కేవలం ఫ్యాన్సీ నంబర్ ద్వారా రవాణాశాఖ కు 74 కోట్ల ఆదాయం వచ్చిందని, అది ఈ ఏడాది వంద కోట్లు దాటుతుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. తాను రవాణాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత పారదర్శకంగా రవాణాశాఖ లో పనులు జరుగుతున్నాయని అన్ని సేవలు దాదాపుగా ఆన్లైన్ లోనే పొందే వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. అనంతరం స్లాట్ బుక్ చేసుకున్న వారికి, లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు మంత్రి అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, అర్ టి ఓ కిషన్ రావు, జిల్లా అర్ టి ఎ మెంబర్ వల్లభనేని రామారావు, ఆర్.జె.సి కృష్ణ, కార్పొరేటర్లు కర్నాటి కృష్ణ, మక్బూల్, మందడపు లక్ష్మి, పకాలపాటి విజయ, దండా జ్యోతి రెడ్డి, నాయకులు పగడాల నాగరాజు, తాజుద్దీన్, తోట వీరభద్రం, కొల్లు పద్మ తదితరులు ఉన్నారు.

# అభివృద్ధిలో ఖమ్మం

(మొదటి పేజీ తరువాయి)

సంతృప్తి వ్యక్తం చేశారు. డివిజన్ లో విద్యుత్, త్రాగునీరు, పారిశుధ్యం, వృద్ధుల పెన్షన్లు, డ్రెయిన్లు తదితర సమస్యలపై ఆరా తీశారు. అసంపూర్తిగా ఉన్న సైడ్ కాల్వల మరమ్మతులు చేపట్టాలని, అవసరం అయ్యే చోట సీసీ రోడ్స్, సైడు కాల్వలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి అదేశించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందుతున్నాయా లేదా అని అవ్వలను ఆరా తీశారు. ప్రతి నెల ఆసరా పెన్షన్ అందుతున్నాయని అవ్వలు నవ్వుతూ బదులిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా స్వయంగా ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలు తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. ఈ సందర్భంగా సుడా నిధులతో 30వ డివిజన్ లో రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మంత్రి ప్రారంభించారు. ఖమ్మం నగరం నేడు అద్భుతంగా ప్రజలకు అవసరమయ్యే అన్ని వసతులు కల్పించామని, ప్రతి గల్లిలో విడిఎఫ్ టెక్నాలజీతో సీసీ రోడ్స్, సి.సి డ్రెయిన్లు వేశామని అన్నారు. ఇప్పటికే పర్యటించిన డివిజన్లలో అసంపూర్తిగా ఉన్న రోడ్లు, ఇరుకు రోడ్లను గుర్తించామని, ప్రజల అభ్యర్థన మేరకు సుడా ఫండ్స్ ద్వారా రూ.12 కోట్లు కేటాయిస్తున్నట్లు చెప్పారు. ఆయా నిధులతో డివిజన్లలో విడిఎఫ్ టెక్నాలజీ తో సీసీ రోడ్స్ నిర్మిస్తామన్నారు. ఇప్పటికే ఎస్డిఎఫ్ నిధులు రూ.50 కోట్లతో ప్రతి అన్ని డివిజన్లలో దాదాపు మూడు కిలమీటర్ల మేర సైడ్ డ్రెయిన్లు నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ పథకం ద్వారా శుద్ధమైన త్రాగునీరు ప్రతిరోజూ వస్తున్నాయని ఒక మహిళ చెప్పడం చాలా సంతోషం కలిగించిందన్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రకాష్ నగర్ గోళ్ళపాడు ఛానల్ పై మరో పార్క్ ఎర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. వర్షాకాలం వచ్చిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, దోమల వ్యాప్తి, రోగాలు ప్రబలకుండా ఉండేందుకు ఇంట్లో పాత కూలర్లు, ప్లాస్టిక్ వస్తువు, కుండీలు, తదితర పని చేయని వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ అధ్వర్యంలో కాల్వలు, నీటి నిల్వ ఉండే ప్రాంతాల్లో ఆయిల్ బాల్స్ పంపిణి చేశామని, ప్రజలు కూడా ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంట నగర్ మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సూరబీ, కార్పొరేటర్లు యర్ర గోపి, ధనాల శ్రీకాంత్, దోన్వాన్ సరస్వతి రవి నాయక్, ముక్కాల కమల, గజ్జెల లక్ష్మీ వెంకన్న, అసిస్టెంట్ కమీషనర్ మల్లీశ్వరి, మునిసిపల్ ఇఇ క్రిష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, డిఈ లు నవ్య జ్యోతి, స్వరూప రాణి, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ శైలజ, నాయకులు పత్తిపాక రమేష్, మెంతుల శ్రీ శైలం, యర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, ఈశ్వర, మల్లేశం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో వేడెక్కిన రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానానికి 100 కోట్లు, గోదారి వరదల వలన ముంపుకు గురవుతున్న అన్ని కాలనీ వాసులకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని అందుకు 1000 కోట్లు మంజూరు చేస్తున్నట్లు రెండు దఫాలుగా హామీలు ఇచ్చారు. ఈ రెండు హామీలే కాకుండా ఎమ్మెల్యే నిధులు కూడా సక్రమంగా విడుదల చేయలేదని ,అనేక సందర్భాలలో కాంగ్రెస్ ఎమ్మెల్యే పోదెం వీరయ్య ఆరోపించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సమస్యలను అనేక దఫాలుగా అసెంబ్లీలో ప్రస్తావించిన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా వ్యవహరించిందని వీరయ్య ప్రజలకు అనేక సందర్భాలు వివరించారు.2024 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుని ఎవరు ఆపలేరని నాయకులు ,కార్యకర్తలు ధీమాగా ఉన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పెద్దగా వ్యతిరేకత లేదని, ఎమ్మెల్యే వీరయ్య ప్రజా సమస్యలపై అనేక పోరాటాలు చేశారని ,ఆంధ్రాలో విలీనమైన ఐదు పంచాయతీలను తెలంగాణలో కలపాలని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి ,రాష్ట్ర గవర్నర్ ను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేసినట్లు ప్రజలకు తెలుసని అందుకే కాంగ్రెస్ పట్ల పెద్దగా వ్యతిరేకత ప్రజల్లో లేదని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.గెలుపు కోసం ప్రజల్లోకి సిపిఎం..... భద్రాచలం నియోజకవర్గంలో గతంలో ఎన్నికల్లో పోటీ చేసేందుకు ప్రత్యర్థి పార్టీలు పోటీ చేసేందుకు ఒకటి రెండుసార్లు ఆలోచించే వారు. కారణం సిపిఎం పార్టీ బలమైన క్యాడర్ ఉండటం, ప్రజల్లో కూడా సిపిఎం కు బలమైన ఓటు బ్యాంక్ కలిగి ఉండేది. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత కొన్ని మండలాలు ఆంధ్రలోకి వెళ్ళటం, కుంజ బుజ్జి ,సున్నం రాజయ్య లాంటి నాయకులు లేకపోవడం, పార్టీ కోసం పని చేసే నాయకులను ఇతర ప్రాంతాలకు కేటాయించడం, వార్డు స్థాయి కేడర్ ప్రజలతో తత్స సంబంధాలు లేకపోవడం ఇలా అనేక రకాలుగా సిపిఎం పార్టీ కొంత బలహీన పడింది. అందుకనే గత ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఎన్నికలకు రెండు నెలలు ముందు ప్రకటించిన కూడా విజయం సాధించడానికి కొంతమేర ఉపయోగపడిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గతంలో జరిగిన పొరపాట్లను సరి చేసేందుకు రాష్ట్ర నాయకత్వం చర్యలు చేపట్టింది అందులో భాగంగానే నియోజకవర్గ కార్యదర్శిగా మచ్చ వెంకటేశ్వర్లు ని నియమించారు. మళ్లీ ప్రజల్లో తమ పార్టీ పై నమ్మకం కలిగేలా గత కొన్ని నెలలుగా సిపిఎం పార్టీ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుంది. అందులో భాగంగానే నేటి నుంచి గోదావరి వరదల వలన తీవ్రంగా నష్టపోయిన, ప్రజల సమస్యలపై, కరకట్ట ఎత్తు పెంచాలని ,రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 110 కోట్లు విడుదల చేయాలని, ప్రతి కాలనీలో పాదయాత్ర చేస్తున్నట్లు మచ్చ వెంకటేశ్వర్లు గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ప్రతిరోజు ఏదో ఒక్క కార్యక్రమం ఉండేలా సిపిఎం పార్టీ నాయకులు కార్యచరణ చేపట్టినట్టు తెలుస్తుంది.2024 అసెంబ్లీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని సిపిఎం పార్టీ గెలిపించుకొని, సిపిఎం పార్టీ కి పూర్వ వైభవం తీసుకురావాలని నాయకులు భావిస్తున్నారు.బిఆర్ఎస్ అభ్యర్థి ఎవరు....!భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం 2024 ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని ఇంతవరకు అధిష్టానం ప్రకటించలేదు. ఆశావాహులు మాత్రం తమకే అధిష్టానం తెక్కెట్టు కేటాయిస్తుంది అని ధీమాతో ఉన్నారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి మద్దిబోయిన బుచ్చయ్య, మానే రామకృష్ణ లు ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్నారు. బిఆర్ఎస్ పార్టీతో కమ్యూనిస్టులు పొత్తు ఉంటుందా లేదా అనేది ఇంకా స్పష్టమైన ప్రకటన వెలువడ లేదు. పొత్తు కుదిరితే భద్రాచలం అసెంబ్లీ టికెట్ సిపిఎంకె కేటాయించాలని, ఆ నాయకులు రాష్ట్రస్థాయిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఈసారి టిఆర్ఎస్ పార్టీ అధిష్టాన్ని ఒప్పించి పోటీ చేసేందుకు కొందరు నాయకులు ప్రయత్నిస్తున్నారు. పొత్తు లేకపోతే బి ఆర్ ఎస్ తరపున ఎవరికి టిక్కెట్ దక్కే అవకాశాలు ఉన్నాయి అనేది స్పష్టంగా తెలియటం లేదు. అందుకే ఎవరి ప్రయత్నం వాళ్లు చేసుకుంటున్నారు. క్రింది స్థాయి నాయకులు ,కార్యకర్తలు మాత్రం ఎవరు అభ్యర్థి తెలియక అయోమయంలో ఉండిపోయారు. భద్రాచలం అసెంబ్లీ స్థానానికి టిఆర్ఎస్ కోటి చేయకుండా పొత్తుల్లో భాగంగా సిపిఎం కు కేటాయించాలని అధిష్టానం చూస్తున్నట్లు తెలుస్తుంది. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ,సిపిఎం మధ్య పొట్టి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకే ఎక్కువ విజయం అవకాశాలు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 'సరిహద్దు'లే అండ

**(మొదటి పేజీ తరువాయి)** స్థాయి అధికారులను సరిహద్దులు మార్చి కారేపల్లి సంబంధించిన వారు అడిగితే ఇది కామేపల్లి పరిధిలో ఉందని, కామేపల్లి కి చెందిన వారు అడిగితే ఇది కారేపల్లి పరిధిలో ఉందని చెబుతూ తమ పబ్బం గడుపుకుంటున్నారు. క్షేత్రస్థాయిలో శుక్రవారం మీడియా ప్రతినిధులు విచారణ చేయగా టియస్ 04 ఈఎస్ 2393 నెంబర్ గల జెసిబి తో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ మట్టి తవ్వకాలు జరుగుతున్న పూర్తి ప్రాంతము సింగరేణి మండల రెవెన్యూ పరిధిలోకి వస్తుందని తెలిసింది. ఈ విషయం తెలుసుకున్న మండల రెవెన్యూ అధికారులు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకునే లోపే ట్రాక్టర్లు పలాయనం చిత్తగించాయి. ఈ క్రమంలో మండల రెవెన్యూ అధికారి సామినేని నరసింహారావు జెసిబిను స్థానిక పోలీస్ స్టేషన్కు తరలించి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ అధికారుల చర్యలను మండల ప్రజలు హర్షిస్తున్నారు. మట్టి అమ్ముకునే దళారులు ఇష్టా రీతిన తయారవడంతో వాస్తవంగా రైతులకు అవసరమైనా మట్టి తవ్వుకునేందుకు అధికారులు అనుమతులు ఇవ్వలేని పరిస్థితి మండలంలో నెలకొంది. ఇలాంటి వాటికి చెక్ పెట్టాలి అంటే దళారుల వ్యవస్థను అంతమొందించడమే మార్గంగా కనిపిస్తోంది. పట్టుకున్న జెసిబిలపై ఉదాసీనత వ్యవహరించకుండా కఠిన చర్యలు తీసుకుంటేనే నిజమైన వారికి న్యాయం జరుగుతుందని మండల ప్రజలు భావిస్తున్నారు. కాగా పోలీస్ స్టేషన్ కు తరలించిన జెసిబి ని వెంటనే విడిపించేందుకు రాజకీయ నేతలు సైతం రంగంలోకి దిగినట్లు సమాచారం. ఈ విషయంలో అధికారులు చర్యలకు పూనుకుంటారా లేక రాజకీయ ఒత్తిళ్లకు తలోగ్గుతారా వేచి చూడాల్సి ఉంది.

# పంచాయతీ కార్మికుల సమ్మెకు కాంగ్రెస్ మద్దతు

## కార్మికులపై ప్రభుత్వ మొండివైఖరి విడనాడాలని డిమాండ్

**మణుగూరు, జూలై 7 (మనం న్యూస్)** : రాష్ట్రవ్యాప్తంగా జూలై 6 నుండి తలపెట్టిన పంచాయతీ కార్మికుల సమ్మెకు వారు ప్రతిపాదిస్తున్న న్యాయపరమైన డిమాండ్లకు మణుగూరు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు పిరినాకి నవీన్ అధ్యక్షతన కాంగ్రెస్ పార్టీ సమన్వయంతో సంపూర్ణమద్దతు తెలియజేసారు. నియోజకవర్గ కోఆర్డినేటర్ కాటిబోయిన నాగేశ్వరరావు నియోజకవర్గ నాయకులు బట్ట విజయగాంధీ లు మాట్లాడుతూ పంచాయతీ కార్మికులకు అండగాఉంటామని పారిశుద్ధ్య కార్మికుల సమస్యలు న్యాయమైన డిమాండ్స్ వెంటనే పరిష్కరించాలి లేనిపక్షం లో తమ భుజాలపై వేసుకొని రాబోయేరోజుల్లో ఉద్యమం ఉధృతం చేస్తామని ఈ అహంకార కేసీఆర్ ప్రభుత్వాన్ని మీడియముఖంగా డిమాండ్ చేసారు ఈకార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం సుధాకర్ రెడ్డి,ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులువెలగపల్లిజాన్,సెక్రెటరీ బోగా



రాజలింగు,సీనియర్ నాయకులు బానోత్ లక్ష్మణ్,జానపాటి వేణు,సొందే విజయ్,కార్యదర్శి భద్రం,మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య పార్టీ సోషల్ మీడియా సభ్యులు షకీల్ పంచాయతీ కార్మికులు సిబ్బంది పలుసంఘాల నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత విద్యా శిక్షణకై దరఖాస్తులు చేసుకోండి

## డిజిఎం పర్సనల్ ఎస్. రమేశ్



**మణుగూరు, జూలై 7 (మనం న్యూస్)** :మణుగూరు ఏరియా పి. వి కాలనీ నందు సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో మహిళలకు యువతి యువకులకు టైలరింగ్, బ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, రెక్సిన్ , లెథర్ బ్యాగ్స్ , క్లాత్ , జూట్ ,బంజారా బ్యాగ్స్, కంప్యూటర్ డిటిపి, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇచ్చుటకై యాజామాన్యం నిర్ణయించారు.సింగరేణి యాజమాన్యం సింగరేణి సేవ సమితి ఆధ్వర్యంలో మణుగూరు ఏరియా నందు మహిళలకు, నిరుద్యోగ యువతి యువకులకు అనుభవజ్ఞులైన అధ్యాపకుల ఆధ్వర్యంలో ప్రస్తుతం ఎంతో డిమాండ్ లో ఉన్న టైలరింగ్, బ్యూటీషియస్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్స్, రెక్సిన్ , లెథర్ బ్యాగ్స్, క్లాత్, జ్యూట్ బంజారా బ్యాగ్స్: కంప్యూటర్ డిటిపి, స్పోకెన్ ఇంగ్లిష్ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వాలని నిర్ణయించడమైనది. శిక్షణ పూర్తి చేసి పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయ హైదరాబాద్ వారిచే సర్టిఫికెట్లు కూడా అందజేయబడుతాయి గతంలో సింగరేణి సేవ సమితి ద్వారా శిక్షణ పొందిన అభ్యర్థులు సొంతంగా యూనిట్లు పెట్టి తాము ఉపాధి పొందడమే కాక సాటి వారికి జీవనోపాధి కల్పించే స్థాయికి ఎదిగారు కాబట్టి ఆసక్తిగల సింగరేణి కుటుంబాల, మాజీ సింగరేణి కుటుంబాల, మహిళలు, యువతి యువతులు, స్థానిక మరియు పరిసర ప్రాంత మహిళలు, యువతులు తమ పూర్తి వివరాలతో కూడిన దరఖాస్తులకు పాస్ పోర్ట్ సైజ్ ఫోటో జత చేసి 20.07.2023 లోపు, జిఎం కార్యలయం లోని పర్సనల్ డిపార్ట్మెంట్ విభాగంలో అందజేయవలసినదిగా డిజిఎం పర్సనల్

# విభజన హామీలను అమలు చేయకుండా మోడీ పర్యటించడం సిగ్గుచేటు

## డీవైఎఫ్ఎస్ఐ జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ



**ఇల్లందు, జులై 07 (మనం న్యూస్)**: ఇల్లందు డి వై ఎఫ్ ఎస్ ఐ, జిల్లా కమిటీ కార్యదర్శి కాలంగి హరికృష్ణ శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం విభజన చట్టంలోని హామీలను అమలు చేయకుండా కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని. ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు రావడం సిగ్గుచేటని డివైఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి కాలంగి హరికృష్ణ నిందించారు .ప్రభుత్వంగిరిజన త్రిపుల్బైటీ, మైనింగ్ విశ్వవిద్యాలయాలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొమ్మిదేండ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఇవ్వ కుండా మోసం చేసిందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం రాష్ట్రాల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ మత విద్వేషాలను రెచ్చగొడుతున్నదని అన్నారు.విభజన చట్టంలోని హామీలను అమలు చేయడం లో కేంద్రప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదనీ, ప్రధాని మోడీ తెలంగాణ పర్యటనకు రావడం సిగ్గుచేటని డైఫీ జిల్లా కార్యదర్శి హరికృష్ణ అన్నారు. తెలంగాణకు బయ్యారం ఉక్కు పరిశ్రమ, ఖాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, మెడికల్ కాలేజీలు, ఐటీలు, ఐ ఐ ఎం లు , త్రిబుల్ ఐటి గిరిజన మైనింగ్ విశ్వవిద్యాలయాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్లు గడుస్తున్న ఇప్పటివరకు ఇవ్వకుండా మోసం చేసింది అని విమర్శించారు , విభజన హామీలను నేరవేర్చాలని డిమాం డ్ చేశారు. మోడీ పర్యటనను వ్యతిరేకిస్తూ శనివారం రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కా విక్రమాలు నిర్వహిస్తామని అన్నారు.బీజేపీ ప్రజల మధ్య చిచ్చు పెట్టి రాజకీయాలు చేస్తున్నదని చెప్పారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా మోసం చేసిందన్నారు. బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తా మని హెచ్చరించారు. ఇప్పటికైనా విభజన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారూ. సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా నాయకులు, సతీశ్, హుసేన్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.



# న్యాయం జరిగే వరకు సమ్మె కొనసాగిస్తాం

## పంచాయతీ కార్మికులు

**బూర్గంపహాడ్ జులై 7 (మనం న్యూస్)** : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పంచాయతీ కార్మికులు సమ్మెలో పాల్గొనడం జరిగినది తెలంగాణ రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు పంచాయతీ కార్మికులు హక్కులు సాధించుకొనుటకు నేటి నుండి సమ్మెను కొనసాగిస్తున్నాం మా న్యాయమైన హక్కులను అమలు చేసే వరకు సమ్మెను కొనసాగిస్తామని సిఐటియు మండల కార్యదర్శి బి తిరుపతయ్య తెలిపారు.ఇది ఇలా వుండగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులు నిర్వాహదిక నిరాహార దీక్ష లో భాగంగా దీక్షను చేపట్టిన సమయానికి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ప్రైవేటు కూలీలను తీసుకొచ్చి గ్రామంలో పారిశుద్ధ పనులు చేయించు కుంటూన్నారు వారిని గ్రామపంచాయతీ కార్మికులు అడ్డుకొని పనులు నిలుపుదల చేసి ట్రాక్టర్ కి అడ్డంగా పడుకొని వారి యొక్క నిరసనను తెలియజేశారుఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులుఎన్ అనిల్, వై వెంకన్న, ఇ పుల్లయ్య, ఎమ్ రాము, ఎమ్ వెంకట నర్సయ్య, బి అక్కమ్మ, కే సునీత, ఎమ్ పుల్లయ్య, టి వెంకన్న, ఎస్కే బాబు టి నాగమ్మ పాల్గొన్నారు.

# నేడు వైఎస్ జయంతి వేడుకలు



**బూర్గంపహాడ్ జులై 7 (మనం న్యూస్)**: బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామంలో శనివారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి నిర్వహిస్తున్నట్లు శ్రీనన్న సైన్యం మండల కమిటీ కన్వీనర్ ముత్తినేని శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కొత్తగూడెం జిల్లా సరిహద్దు జూలూరుపాడు మండలం వినోబానగర్ వద్ద ఉదయం 11 గం,,లకు శీనన్న కు ఘన స్వాగతం పలికేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు,పొంగులేటి ,పాయం,బ్రహ్మయ్య అభిమానులు, మండల ముఖ్య నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# రాయిగూడెం ఉపాధ్యాయుడు సస్పెండ్

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు : ఎంఈఓ కృష్ణయ్య



**ఆళ్లపల్లి, జూలై 7 (మనం న్యూస్)**: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసే ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని ఎంఈఓ కృష్ణయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలోని రాయగూడెం పాఠశాలలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఉపాధ్యాయుడు రామకృష్ణను జిల్లా సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదరు పాఠశాల ఉపాధ్యాయుడు పాఠశాలకు సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నాడని, మధ్యాహ్న భోజనం బియ్యాన్ని సొంతానికి, వాడుకోవటం, పాఠశాల నిధులను ఎస్ఎంసి కమిటీ కి తెలియకుండా దుర్వినియోగం చేయటం, విద్యార్థులకు కనీస విద్యార్థులకు విద్యాబోధన సక్రమంగా అందించలేకపోతున్నాడని వచ్చిన ఆరోపణల దృష్ట్యా గత మంగళవారం మండల విద్యాశాఖధికారి పి.కృష్ణయ్య కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆ. వీరన్న లు కలిసి పాఠశాలను సందర్శించి గ్రామస్థులతో సమావేశం నిర్వహించి నివేదికను జిల్లా విద్యాశాఖది కారికి సమర్పించారు.క్రమశిక్షణ చర్యలలో భాగంగా సదరు ఉపాధ్యాయుడిని సస్పెండ్ చేస్తు జిల్లా విద్యాశాఖధికారి ఉత్తర్వులు జారీ చేశారు

# బిఆర్ఎస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## భద్రాచలం ఎంఎల్ఏ పొదెం వీరయ్య




**భద్రాచలం, జూలై 8 (మనం న్యూస్ ):** బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు ఎంఎల్ఏ పొదెం వీరయ్య సూచించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భద్రాచల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సరెళ్ళ నరేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన భద్రాచలం మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, భూస్థాయి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ శ్రేణులు బూత్ స్థాయిలో ప్రజల్లోకి వెళ్లి తెలంగాణ ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ పార్టీని రాబోవు ఎన్నికల్లో అధికారంలోకి తీసుకువచ్చే విధంగా శ్రమించాలని ఆయన మాట్లాడారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలోనే ప్రతీ కార్యకర్త బూత్ స్థాయిలో ప్రజల్లోనికి వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను వివరించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడగానే....రైతులకు రెండు లక్షల రుణమాఫీ ప్రతి ఇంటికి 500 కే గ్యాస్ సిలిండర్, అర్హులైన ప్రతి ఒక్కరికి 4000 రు/- పెన్షన్, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ, పేదవారికి ఇల్లు కట్టుకోవటానికి ఇందిరమ్మ ఇంటి పథకం ద్వారా 5 లక్షల సాయం, పోడు భూములకు రైతులకు పట్టాలు, దరణి పోర్టల్ రద్దు, అన్ని పంటలకు గిట్టుబాటు ధర, కౌలు రైతులకు ఎకరానికి 12,000 రు/- సాయం, రైతు వ్యవసాయ పెట్టుబడిగా ఎకరానికి 15 వేల సాయం తప్పనిసరిగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అడబాల వెంకటేశ్వరరావు, భోగాల శ్రీనివాసరెడ్డి, బలుసు నాగ సతీష్, బంధం శ్రీనివాస్ గౌడ్, సరెళ్ళ వెంకటేష్,రాసామాల రాము,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు చింతిరేల సుదీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు అంబటి మణికంఠ,యూత్ కాంగ్రెస్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్త నిఖిల్, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మహ్మద్ ఖాన్, రాంప్రసాద్,నాగరాజు,తోకల ప్రసాద్,బాగిశెట్టి మహేష్, ముత్తా సురేష్, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు వసంతల రాజేశ్వరి,పంధాల సరిత, ఓంపాలు దేవకి,సోంపక నీరజ,ఎస్కే వసిమ,ఎస్కె హసీనా తదితరులు పాల్గొన్నారు.



# యం జి గ్లోస్టర్ వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేయించుకున్న రేగ కాంతారావు

**భద్రాచలం, జూలై 8( మనం న్యూస్) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు భద్రాచలంలో యం జి గ్లోస్టర్ వాహనాన్ని రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయానికి వచ్చితన వాహనాన్ని నిబంధన ప్రకారం రిజిస్ట్రేషన్ చేయించు కున్నారు. కార్యాలయానికి విచ్చేసిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కి భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ తోట తిరుపతి పూల మొక్కను అందజేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కామిరెడ్డి రామ కొండారెడ్డి, నక్క ప్రసాద్, పూజారి కృష్ణ, పినపాక నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు యాంపాటి సందీప్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ మైనారిటీ సెల్ నాయకులు ఎండి ఆదం (వీడియో ఎడిటర్) యువజన నాయకులు సుగ్యాల శ్రీకాంత్, గుమ్మడి వెల్లి సాయి , కోరి వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

# సీనియార్టీ ప్రకారం సీఆర్టిల టీచర్లు బదిలీలు



**భద్రాచలం, జూలై 8 (మనం న్యూస్ ) :** గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న గిరిజన విద్యార్థిని, విద్యార్థులకు విద్యా వ్యవస్థను పటిష్ఠ పరచడానికి అన్ని పాఠశాలల్లో సిఆర్టి టీచర్లతో సర్దుబాటు చేయడం జరిగిందని ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారి(జనరల్), ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ అన్నారు.శుక్రవారం నాడు పీఎంఆర్సి భవనంలోని సమావేశ మందిరంలో వివిధ సబ్జెక్టులకు సంబంధించిన సి ఆర్ టి లను సీనియార్టీ ప్రాతిపదికన ఒకే పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు పని చేసిన వారిని తప్పనిసరిగా కౌన్సిలింగ్ ద్వారా వేరే పాఠశాలకు మార్చడం జరిగిందని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 50 గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలు, కన్వర్టెడ్ పాఠశాలలకు సి ఆర్ టి లకు నియమించడం జరిగిందని, సబ్జెక్టుల వారిగా బాలికల పాఠశాలలకు మహిళా టీచర్లను, బాలుర పాఠశాలలకు పురుషులను కౌన్సిలింగ్ ద్వారా నియమించడం జరిగిందని,ఇందులో బయోసైన్స్ 28 మంది, సాంఘిక శాస్త్రంలో 35 మంది, తెలుగు సబ్జెక్టులో 11 మంది, హిందీ సబ్జెక్టుకు ఒకరు, ఫిజికల్ సైన్స్ లో 33మందిని,కౌన్సిలింగ్ ద్వారా ఆయా పాఠశాలలకు నియమించామని,ఈ యొక్క కౌన్సిలింగ్ ఏటీడీవోలు, సి ఆర్ టి యూనియన్ సభ్యుల సమక్షంలో ఎటువంటి వివాదాలకు, పొరపాటులకు తావు లేకుండా పారదర్శకంగా కౌన్సిలింగ్ చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసీఎంఓ రమణయ్య, ఇల్లందు ఏ టి డి ఓ రూపా దేవి, దమ్మపేట ఎ టి డి వో చంద్రమోహన్, జి సి డి ఓ అలివేలు మంగతాయారు, కార్యాలయం సిబ్బంది నారాయణ ,రంగయ్య, సురేష్, అఖిల్, ఈశ్వర్,సి ఆర్ టి లు పాల్గొన్నారు.



# ఘనంగా మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు

**ఖమ్మం, జూలై 7(మనం న్యూస్) :** అభినవ అంబేద్కర్, ఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, విహెచ్పిఎస్ కార్యకర్తలందరికీ మిఠాయిలు పంచారు. అనంతరం మీడియాతో మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ..... ఈ వర్షాకాల పార్లమెంటు సమావేశాల్లోనే ఇటు ప్రతిపక్షం దాగుడుమూతలు ఆడకుండా లోక్ సభ రాజ్యసభలో, ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించే విధంగా చిత్తశుద్ధిని చాటుకోవాలని సూచించారు. పార్లమెంటులో అత్యధిక మెజారిటీ ఉన్న భారతీయ జనతా పార్టీ తను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించి మాదిగ ఉప కులాలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి 9 ఏళ్లు గడిచినా ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా బిజెపి జరగబోయే పార్లమెంటు సమావేశాల్లో సామాజిక న్యాయమైన ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్లో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. అందుకోసం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కోసం జాతీయస్థాయిలో ఎం ఎస్ పి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలను నిర్మాణాత్మకంగా సన్నద్ధం చేస్తూ జూలై మూడో వారంలోనే జాతీయస్థాయిలో హైదరాబాదులో 20 లక్షల మందితో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో.... ఎంఎస్పి జిల్లా కో కన్వీనర్...తూరుగంటి అంజయ్య మాదిగ, విహెచ్పిఎస్ మహిళా రాష్ట్ర అధ్యక్షులు... సామినేని భవాని చౌదరి, ఎంఎస్పి జిల్లా నాయకులు మాచర్ల క్రాంతి మాదిగ, తూ రు గంటి రాము, గాజుల నరసింహారావు, కర్రీ శ్రీనివాస్ సూరే పల్లి నాగేశ్వరరావు, దొడ్డేల సైదులు, బుట్టి నాగేశ్వరరావు, విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షులు జీవరత్నం, మంద గోపాలరావు, గుంజులూరి వెంకటేశ్వర్లు,గుర్రం వీరన్న శ్రీను శ్రీకాంత్, బలంతు యేసు, కత్తుల శ్రీను, తగరం నాగరాజు, తగరం ఆదాము, రవి, కన్న కంటి హర్షవర్ధన్, రాజశేఖర్, కోట నరేష్, ఉపేందర్, రామారావు,తదితరులు పాల్గొన్నారు.

# విభజన హామీలు అమలు చేయాలి

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అక్రమ అరెస్టు ఖండించండి



**భద్రాచలం, జులై 8 (మనం న్యూస్):** నేడు తెలంగాణ రాష్ట్ర పర్యటనకు విచ్చేస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గో బ్యాక్ అంటూ తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలు అమలు చేయాలని తెలంగాణ కు రావాల్సిన వాటా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ, వరంగల్ నగరంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు నిరసన కార్యక్రమాన్ని అడ్డుకొని అరెస్టు చేయడం నిరసిస్తూ, సిపిఐ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను తగలబెట్టారు.ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి ఆకోజు సునీల్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణకు రావాల్సినటువంటి విభజన హామీలు అమలు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని, బయ్యారం కేంద్రంగా ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం చేయాలని ,తెలంగాణలో కాజీపేట రైల్వే కోచ్ ఏర్పాటు చేయాలని తెలంగాణలో గిరిజన విశ్వవిద్యాలయం కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేసే విధంగా కేంద్రం జోక్యం చేసుకోవాలని ,కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి రావాల్సిన వాటాను అందజేసి తెలంగాణ రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని భద్రాచలం పట్టణానికి ఆనుకొని ఉన్న ఐదు గ్రామపంచాయతీలు తెలంగాణకు ఇవ్వాలని ఎందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ బత్తుల నరసింహులు. హిమాం ఖాసిం. కల్లూరి శ్రీరాములు. ఎస్కే ఖాదర్ .డానియల్ ప్రదీప్. బద్ది బాబి .శోభన్ .వింజం నాగసాయి. అయినాల రామకృష్ణ. కొలిపాక శివ .తామస్ .తదితరులు పాల్గొన్నారు

# గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్లను పరిష్కరించాలి

**ఇల్లందు, జూలై 07 (మనం న్యూస్):** ఇల్లందు గ్రామపంచాయతీ కార్మికులు వారి డిమాండ్లను పరిష్కరించాలని రెండో రోజు సమ్మె కార్యక్రమంలో శుక్రవారం అన్ని రాజకీయ నాయకుల సంఘీభావం తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ,కాంగ్రెస్ నాయకులు అరేం పాపారావు, ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు కే.సారయ్య, ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కు సారంగపాణి, సిఐటియు డివిజన్ కన్వీనర్ ఎస్.ఏ.నబి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు బానోతు రాంసింగ్ డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఎడల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని అనుసరిస్తుందని విమర్శించారు.పెరిగిన నిత్యవసర సరుకుల ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని కార్మికులు అడుగుతున్నారే తప్ప ముఖ్యమంత్రి ఆస్తులను అడగటం లేదన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా తన మొండి వైఖరిని విడనాడి కార్మికుల వేతనాలను పెంచాలని,పర్మినెంట్ చేయాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని,ప్రమాద భీమా కల్పించాలని, చట్టబద్ధమైన హక్కులు,సౌకర్యాలు అమలు చేయాలని, బిల్ కలెక్టర్లు,కారో బార్లను సహాయ కార్య దర్శులుగా నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సమ్మె డిమాండ్లను పరిష్కరించేంతవరకు కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ వర్కర్ల మండల జేఏసీ చైర్మన్ తొగర సామేల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు తోడేటి నాగేశ్వరరావు,ఎస్ కే యాకుబ్ షావలి, ఏఐటియుసి జిల్లా నాయకులు దేవరకొండ శంకర్,బంధం నాగయ్య, సిఐటియు జిల్లా నాయకులు తాళ్లూరి కృష్ణ, గ్రామపంచాయతీ జిల్లా జేఏసీ కో కన్వీనర్ జటంగి వెంకన్న నాయకులు రామిశెట్టి నరసింహారావు,రామల్ల మోహన్ రావు, గుగులోతు లక్ష్మణ్, బోశెట్టి గోపి,భూక్య తిరుపతి,తాండ్ర కిరణ్, ఎగ్గి విజయ్ కుమార్, ఎలక రాధాకృష్ణ, బానోతు కిషోర్, కారంగుల కిరణ్,ఏనుతుల రామ నరసయ్య,ఈసం అరుణ,సపావట్ వెంకన్న,సుమలత తదితరులు పాల్గొన్నారు.



# మోడీ గో బ్యాక్

## –సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నేత ఆవునూరి మధు

**ఇల్లందు, జూలై 07 (మనం న్యూస్):** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు శుక్రవారం విడుదల చేసిన పత్రిక ప్రకటనలో వారు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 8వ తారీఖున దేశ ప్రధాని నరేంద్ర మోడీ పర్యటనను వ్యతిరేకించాలని, మోడీ గో బ్యాక్ అంటూ ప్రజలందరూ నినదించాలని సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు ప్రజలకు పిలుపునిచ్చారు. గురువారం మణిపూర్ అల్లర్లపై ట్రైసిటీ క్రిస్టియన్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో వరంగల్ లో నిర్వహించిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో వివిధ పార్టీల ప్రతినిధులతోపాటు కామ్రేడ్ మధు హాజరై మాట్లాడారు. మణిపూర్ లో క్రిస్టియన్ల,గిరిజనుల భూములను ఆక్రమించేందుకు వారి మధ్యనే గొడవలు సృష్టించి ఆదివాసీలను, క్రిస్టియన్లను ఆ ప్రాంతం నుంచి వెళ్లగొట్టేందుకు మోడీ ఫాసిస్ట్ విధానాలను అమలు చేస్తున్నాడని విమర్శించారు. ఆదివాసీల తరపున పోరాడుతున్న నాయకులను, మేధావులను ఎన్కౌంటర్ల పేర హత మారుస్తున్నారని, క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధాలకు గురి చేస్తున్నారని విమర్శించారు. కార్పొరేట్ కంపెనీలకు, పెట్టుబడిదారులకు ఖనిజ సంపాదనంతా అప్పగించడానికే భూముల ఆక్రమణకు పూనుకుంటున్నారని, అందులో భాగంగానే మతాల మధ్య అల్లర్లను సృష్టించి మారణ హోమాన్ని కొనసాగిస్తున్నారని నిందించారు. ఈ అల్లర్లపై నోరు మెదపని ప్రధాని ఈనెల 8వ తారీఖున వరంగల్ లో ఎలా పర్యటిస్తారని ప్రశ్నించారు. ఈ పర్యటనను ప్రజలు ప్రజాస్వామిక వాదులు వ్యతిరేకించాలని, మోడీ గో బ్యాక్ అంటూ ప్రజలంతా నినదించాలని పిలుపునిచ్చారు.



# అధిక ఫీజుల దోపిడీలో ప్రైవేట్, పాఠశాలల యాజమాన్యాలు

## విషయం తెలియనట్టుగా వ్యవహరిస్తున్న అధికార యంత్రాంగం

**ఇల్లందు, జూలై 07 (మనం న్యూస్):** ఇల్లందు పిడిఎస్ యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రాష్ట్ర సహాయ కార్యదర్శి శుక్రవారం ఇల్లందు పట్టణంలో విద్యావ్యవస్థ పై తను చేసిన అధ్యయనంపై వివరాలను తెలిపారు. ప్రయివేట్, పాఠశాలల యజమాన్యాలు అధిక ఫీజులతో విద్యార్థుల తల్లిదండ్రులను నిలువు దోపిడి చేస్తున్న విద్యాశాఖ అధికారులు ఏమీ జరగనట్లు నటిస్తున్నారని, ప్రైవేట్ పాఠశాలలు నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న పట్టించుకునే నాధుడు లేకుండా పోయాడని పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి కాంపాటి పృథ్వి అన్నారు.ఇల్లందులో ప్రవేట్ పాఠశాలల ఫీజుల వసూలు శృతి మించిపోయిందని విద్యార్థుల తల్లిదండ్రుల నుండి అనేక రకాలుగా అధిక మొత్తంలో వసూళ్లు చేస్తున్నారన్నారు. ఇల్లందులో పేరు మోసిన ప్రయివేటు పాఠశాలలో ఇప్పటికే అడ్మిషన్లు ఎక్కువై ఒక్కొక్క బెంచ్ కి ఐదుగురు విద్యార్థులను కూర్చోబెడుతున్నారని ఆ పాఠశాలలో అడ్మిషన్లు ఎక్కువ అయ్యాయని న్యూ అడ్మిషన్ తీసుకోవడం లేదంటూనే ప్రారంభంలో జాయిన్ అయినా వారి కంటే పదింతలు ఎక్కువ ఫీజు వసూలు చేస్తున్నారని, ఇదే విషయాన్ని విద్యాశాఖ అధికారులకు దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. తరగతి గదులలో ఉండవలసిన విద్యార్థుల కంటే ఎక్కువ విద్యార్థులను తీసుకోవడం తో కుక్కి కుక్కి కూర్చోబెడుతున్నారని ఇదేమిటని ప్రశ్నించిన వారికి 'నో' అడ్మిషన్ సూత్రాన్ని అమలు చేస్తున్నారని, నర్సరీ,ఎల్కేజీ, యూకేజీ లకు 20 నుండి 30 వేల రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని, వీటితోపాటు పాఠశాలలోనే యూనిఫామ్,టై, బెల్టు కొనుగోలు చేయాల్సిందేనని పాఠశాల యాజమాన్యాలు ఒత్తిడి చేస్తున్నారని వీటిని కూడా అధిక లాభాలకు పిల్లలకు విక్రయిస్తున్నారన్నారు. విద్యాసంస్థల ద్వారా కోట్ల రూపాయలు ఆదాయాన్ని గడిస్తున్నవిద్యార్థులకు కల్పించాల్సిన సౌకర్యాలు నామమాత్రంగానే ఉంటున్నాయి. రేకుల షెడ్ లలో నే తరగతుల నిర్వహణ చేస్తున్నారని, నిబంధనల ప్రకారం ఉండాల్సిన బిల్డింగులు, ప్లేగ్రౌండ్, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం,ఫైర్ సేఫ్టీ,తరగతి గదుల్లో ఫ్యాన్లు ఒక్కటి కూడా సరిగా ఉండకుండానే పాఠశాలలను నడిపిస్తున్నారని, విద్యార్థి సంఘాలు ఇలాంటి సమస్యలను పరిష్కరించవలసిందిగా ఎన్ని ఆందోళనలు, విజ్ఞప్తులు చేసిన అధికారుల్లో చలనం లేదని ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లిన వారు సైతం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లోవిద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలనుఫీజుల దోపిడిని వెంటనే నివారించకుంటేవిద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఆందోళనలో నిర్వహిస్తామని హెచ్చరించారు.



# కాంగ్రెస్ నాయకురాలు బానోత్ విజయలక్ష్మి పాదయాత్ర

**ఇల్లందు, జూలై 07 (మనం న్యూస్):** ఇల్లందు కాంగ్రెస్ నాయకులు బానోత్ విజయలక్ష్మి. కిషన్ నాయక్.లు శుక్రవారం పార్టీ బలోపేతానికి తనవంతు కృషిగా నియోజకవర్గ పరిధిలో తనదైన శైలిలో తన వర్గీయులను వెంటబెట్టుకొని నియోజకవర్గ పరిధిలోని గ్రామాలలో పర్యటిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఇల్లందు మండలం(1)ఒడ్డు గూడెం(2) చిన్నంగళ గడ్డ (3). నెహ్రూ నగర్ (4)చెర్ల గడ్డ (5) కోయ గుంపు.గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు బానోతు విజయలక్ష్మి విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో ప్రజల కష్టాలు తెలుసుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే ఏ విధంగా లబ్ధి చేకూరుస్తానో వారికి వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తు పాదయాత్ర కొనసాగించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎవరు అధైర్య పడవద్దని అని అందరికీ కాంగ్రెస్ అండగా ఉంటుందని అభయ హస్తాన్ని గెలిపించుకోవాలని వారు ప్రజలను కోరారు. విజయలక్ష్మి ఆమెతో పాటు భర్త ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ మాజీ డిసిసి సెక్రటరీ బానోతు కిషన్ నాయక్, గార్ల మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు. ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆటో యూనియన్ లీడర్ సతీష్, ధర్మ పలువురు మద్దతు తెలిపారు. సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆశీస్సులతో రానున్న ఎన్నికల్లో బానోతు విజయలక్ష్మి ఈసారి ఇల్లందు ఎమ్మెల్యేగా పోటీకి సిద్దంగా ఉన్నట్టు సమాచారం...



# నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించిన కాంగ్రెస్ నాయకులు డాక్టర్ జి.రవి

**ఇల్లందు, జూలై 7(మనం న్యూస్):** ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామ పంచాయతీలో శుక్రవారం గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు. డాక్టర్. జి .రవి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఇల్లందు మండలం తిలక్ నగర్ గ్రామపంచాయతీలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై వారికి ప్రియతమ నేత రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ , టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో సబ్బండ వర్గాలకు ప్రకటించిన మేలును గురించిన (డిక్లరేషన్ )సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రజలతో మాట్లాడుతూ 2023 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర, 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, చేయూత పథకం కిందవృద్ధులువికలాంగులు ,వితంతువులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు చేనేత కార్మికులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు, డయాలసిస్ రోగులకు నెలకు 4000 రూపాయల పెన్షన్,తెల్ల కార్డున్న ప్రతి కుటుంబానికి 5 లక్షల వరకు అన్ని జబ్బులకు ఆరోగ్య శ్రీ పథకం కింద ఉచిత వైద్యం, ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం ఇందిరమ్మ ఇల్లుల మంజూరు, ప్రతి పేద కుటుంబానికి 9 రకాల నిత్యావసర సరుకుల (రేషన్) పంపిణీ , నిరుద్యోగులకు నెలకు 4000 రూపాయల నిరుద్యోగ భృతి, ప్రభుత్వం ఏర్పడిన తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల భర్తీ, ఎస్సీ, ఎస్టీ, బీసీ ,మైనారిటీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులందరికీ ఫీజు రియంబర్స్మెంట్, తెలంగాణ అమరవీరుల కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం, నెలకు 25 వేల గౌరవ పెన్షన్, 18 సంవత్సరాలు పైబడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ అందజేత, కేజీ టు పీజీ ఉచిత విద్య, తదితర సంక్షేమ కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతుందని వారు ప్రజలకు వివరించారు.2023 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు పట్టణ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పసిక తిరుమల్, మాజీ కౌన్సిలర్ ధారావత్ కృష్ణ, ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ బీసీ సెల్ అధ్యక్షులు ఆనంద్, రవి తదితరులు పాల్గొన్నారు.





## బీసీ నేతలకు బీఎస్పీ ఆహ్వానం

### పార్వతి రమేష్ నాయక్

**మరిపెడ, జూలై 07(మనం న్యూస్):** బీసీ నేతల కోసం బీఎస్పీ తలుపులు ఎప్పటికి తెరిచే ఉంటాయని, ప్రాధాన్యతను ఇవ్వని బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నుంచి బీసీలు బయటకు రావాలని బీఎస్పీ డోర్నకల్ మహిళ విభాగ కన్వీనర్ పార్వతి రమేష్ నాయక్ శుక్రవారం ఓ ప్రకటన ద్వారా పిలుపునిచ్చారు. బీసీలకు రాజకీయంగా అసెంబ్లీ టికెట్లు, పార్లమెంట్ టికెట్లు ఇవ్వడానికి పుట్టిన పార్టీ బహుజన సమాజ్ పార్టీ ప్రతి మండలానికి అధ్యక్షులుగా బీసీ లకు ఇస్తుందని, అలాగే జిల్లా ప్రెసిడెంట్ కూడా అవసరం అయితే సమర్థవంతము అయిన నాయకులు వస్తె కూడా వారికి పార్టీ విధి విధానాల దృష్ట్యా బీసీలకు పెద్దపీట వేస్తోందని తెలియజేశారు. డోర్నకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీల్లో బీసీలకు సముచిత ప్రాధాన్యత లేదన్నారు. ఉద్యమ స్ఫూర్తి తో పని చేస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ ఏళ్ల వేళల ప్రతి ఒక్క బీసీకి ఆహ్వానం పలుకుతుంది పార్వతి రమేష్ నాయక్ తెలిపారు.

## బీజేపీని ఓడించాలి :

## ఏఐవైఎఫ్ మానుకోట అధ్యక్షుడు వీరవెల్లి రవి

**మరిపెడ, జూలై 07(మనం న్యూస్):** మతోన్మాద బీజేపీని ఓడించాలని, అఖిల భారత యువజన సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు వీర వెల్లి రవి పిలుపు నిచ్చారు. శుక్రవారం మరిపెడ మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య మరిపెడ మండల ప్రథమ మహాసభ




గోగుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభ కు ముఖ్య అతిథిగా హాజరైన రవి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ పరం చేస్తూ యువతీ, యువకులకు ఉద్యోగాలు లేకుండా చేస్తున్నారన్నారు. బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత యువకుల కు ఉద్యోగాలు వస్తాయన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం బయ్యారం లో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయక పోతే ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు. అనంతరం అఖిల భారత యువజన సమాఖ్య మరిపెడ మండల సమితిని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా అనపర్తి మధు, ప్రధాన కార్యదర్శిగా గంధసిరి సాయి, ఉపాధ్యక్షుడిగా గుగులోత్ ప్రేమ్, సహాయ కార్యదర్శిగా బొమ్మగాని ఉమ, కోశాధికారిగా శేఖర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఐఎస్ఎఫ్ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుగు కుమార్, సీపీఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ గౌడ్, గొగుల శ్రీను, గుగులొత్ రవి, మధు, సాయి, శేఖర్, బిచ్చ తదితరులు పాల్గొన్నారు.

## సునార్ కార్ సంఘం మండల కమిటీ ఎన్నిక

**తొర్రూర్ జూలై 07 (మనం న్యూస్):** సునార్ కార్ సంఘం తొర్రూర్ మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఆ సంఘం మండల అధ్యక్షులుగా మాలి మురళి,ఉపాధ్యక్షులుగా తునగర్ దేవేందర్,ప్రధాన కార్యదర్శిగా తునగర్ సురేష్, కోశాధికారిగా మార్య రతన్ సింగ్, సహాయ కార్యదర్శిగా వకార్య బాలరాజు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ తమపై నమ్మకంతో ఎన్నుకున్న సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ అభివృద్ధి కోసం కృషి చేస్తామని, సంఘ సభ్యులకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉండి ఆదుకుంటామన్నారు.ప్రభుత్వ నుండి వచ్చే ప్రతిఫలాలను ప్రతి ఒక్క సభ్యులకు అందేలా కృషి చేస్తామన్నారు. అనంతరం ప్రమాణ స్వీకారం చేశారు.ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘ జిల్లా అధ్యక్షులు మోత్కూరు శంకర్,ప్రధాన కార్యదర్శి కృపాకర చారి,కోశాధికారి తుమ్మనపల్లి నాగేంద్ర చారి, జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం

– 14న గోపాలగిరిలో ఆయిల్ ఫామ్ పరిశ్రమకు శంకుస్థాపన

– ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటుకు రూ.175 కోట్ల వెచ్చింపు

– ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి



**తొర్రూరు, జూలై 07 (మనం న్యూస్):** ఆయిల్ ఫామ్ పంట సాగుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహం కల్పిస్తుందని ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కంచర్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈ నెల 14న తొర్రూరు మండలం గోపాలగిరిలో ఆయిల్ ఫామ్ పరిశ్రమకు శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో శుక్రవారం గ్రామ శివారులో పరిశ్రమకు కేటాయించిన భూమిని ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఆయిల్ ఫెడ్ ఉన్నతాధికారులు పరిశీలించారు. పరిశ్రమ ఏర్పాటు చేయనున్న స్థలంలో నిర్వహించే సభపై ప్రజా ప్రతినిధులు, అధికారులకు రాష్ట్ర చైర్మన్ పలు సూచనలు చేశారు.అంతకుముందు హరిపిరాలలోని ఫామ్ ఆయిల్ నర్సరీని ఆయిల్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ పరిశీలించారు.స్థానిక ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య, ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్ రెడ్డి, జిఎం సుధాకర్ రెడ్డి లతో కలిసి రామకృష్ణారెడ్డి మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగును ప్రోత్సహించేందుకు తొర్రూరు మండలంలోని గోపాలగిరిలో రూ.175 కోట్లు వెచ్చించి 45 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ ఫామ్ పరిశ్రమ ఏర్పాటు చేయనున్నామన్నారు. పరిశ్రమ ఏర్పాటు వల్ల 5 వేల మందికి ప్రత్యక్ష ఉపాధి లభిస్తుందన్నారు. రూ.75 లక్షలతో ప్రహరీ నిర్మిస్తున్నామని తెలిపారు. 2025 నాటికి పరిశ్రమను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఈనెల 14న మండలంలోని గోపాలగిరిలో నిర్వహించే ఆయిల్ ఫామ్ పరిశ్రమ శంకుస్థాపన కార్యక్రమానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు.తొర్రూరు లో ఆయిల్ ఫెడ్ కు రాష్ట్ర ప్రభుత్వం 84 ఎకరాలు కేటాయించిందని గుర్తు చేశారు. సాంప్రదాయ పంటలైన వరి, పత్తి ల స్థానంలో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తే లాభాలు గడించవచ్చని తెలిపారు. ఈ పంట సాగు చేస్తేప్రభుత్వం ఎకరానికి రూ. 30 వేల సబ్సిడీ ఇవ్వడంతో పాటు బ్యాంకుల ద్వారా నాలుగేళ్లకు గాను రూ. 1.20 లక్షల రుణాల్ని కూడా రైతులకు ప్రభుత్వం ఇప్పించనున్నదన్నారు. ఈ రుణాలను నాలుగేళ్ల వరకు రైతులు చెల్లించకుండా ఉండేందుకు బ్యాంకుల ద్వారా మారటోరియం విధిస్తారని తెలిపారు. దేశ వ్యాప్తంగా ప్రతి ఏటా రూ. 70వేల కోట్ల విలు వైన పామాయిల్ను విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కల కొరకు ఎకరానికి రూ.11,600 , అంతర పంటల కోసం సంవత్సరానికి రూ.4200 (4 సంవత్సరాల వరకు) రాయితీ అందించబడుతుందన్నారు. బిందు సేద్యానికి ఎకరానికి రూ.20,317 వేలు రాయితీ కింద ప్రభుత్వం అందిస్తున్నారు. రైతులు ప్రభుత్వ ప్రోత్సాహాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి సూర్యనారాయణ, ఆయిల్ ఫెడ్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి,పిఎసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, ఈజీఎస్ రాష్ట్ర డైరెక్టర్ లింగాల వెంకటనారాయణ గౌడ్, ఆర్ బీ ఎస్ మండల కోఆర్డినేటర్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,ఆయిల్ ఫెడ్ అసిస్టెంట్ డైరెక్టర్ సోమేశ్వర్ రెడ్డి, తహసీల్దార్ నాగేంద్రప్రసాద్, వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, ఆయిల్ఫెడ్ జిల్లా ఇన్చార్జ్ సీహెచ్ రాములు, డివిజన్ ఉద్యాన శాఖ అధికారి రాకేష్, ఆయిల్ ఫామ్ నర్సరీ కాంట్రాక్టర్ రావుల నరసింహారెడ్డి,గోపాల గిరి సర్పంచ్ ధర్మారపు శ్రీనివాసరావు, స్థానికులు రాఘవరెడ్డి,ఎర్ర సంపత్, నలమాస ప్రమోద్, కొమురయ్య పాల్గొన్నారు.

## మోడీ బహిరంగ సభ విజయవంతం చేయాలి

**తొర్రూర్, జూలై 7 (మనం న్యూస్):** వరంగల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడానికి ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేస్తున్న సందర్భంగా బిజెపి ఆధ్వర్యంలో భారీ బహిరంగసభ ఏర్పాటు చేశామని, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం



చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాషా పిలుపునిచ్చారు. శుక్రవారం తొర్రూర్ లో జరిగిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఖాజీపేట లో రైల్వే వ్యాగన్ తయారీ యూనిట్ శంకుస్థాపన కు ప్రధాని నరేంద్ర మోడీ రావడం తెలంగాణ ప్రాంత అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారనేదానికి నిదర్శనం అని తెలిపారు. తెలంగాణ సమగ్రాభివృద్ధి కి ప్రధాని నరేంద్ర మోడీ ఎలాంటి వివక్ష లేకుండా టీమిండియా స్ఫూర్తి తో కృషి చేస్తున్నారని తెలిపారు. దాదాపు 6100 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన కు ప్రధాని వరంగల్ కు వస్తున్నారని ప్రజలు, బీజేపీ శ్రేణులు పెద్ద ఎత్తున తరలి వచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తొర్రూరు మండలం నుండి రెండు వేల మందిని తరలించడానికి వాహనాలు సిద్ధం చేశామని తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, ఎస్సీ మోర్చ మహా బాద్ పార్లమెంట్ ఇంఛార్జి అలిసేరి రవిబాబు,రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్, కాగు నవీన్,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ,కొండ రాజు, తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణకార సంఘం మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**పెద్దవంగర, జులై 7, (మనం న్యూస్) :** స్వర్ణకార సంఘం పెద్దవంగర మండల నూతన కమిటీని గురువారం ఎన్నుకున్నారు. తొర్రూర్ మండల కేంద్రంలోని తిరుమల గార్డెన్ లో జరిగిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకార సంఘం నూతన కమిటీని మహబూబాబాద్ జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా పెద్దవంగర మండల నూతన అధ్యక్షులుగా బోగోజు సురేష్ బాబు,ప్రధాన కార్యదర్శి తంగళ్ళపల్లి సాయికుమార్, ఉపాధ్యక్షులు కొరివి మూర్తి, కోశాధికారి తంగళ్ళపల్లి కిరణ్ కుమార్ చారి, సహాయ కార్యదర్శి మారోజు మహేంద్ర చారి జరిగిన ఎన్నికల్లో భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు సురేష్ బాబు మాట్లాడుతూ స్వర్ణకార సంఘం సభ్యులు తనకిచ్చిన ఈ సదవకాశానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘం అభివృద్దే నా



ధ్యేయంగా సంఘంలో ఉన్నటువంటి ప్రతి ఒక్క సభ్యుడి అభివృద్ధి చెందే విధంగా సంఘం సమస్యలపై పోరాడేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మోత్కూర్ శంకర్, ఎర్రోజు కృపాకరాచారి, తుమ్మలపల్లి నాగేంద్రా చారి, వంగాల సోమ నరసయ్య చారి తదితరులు పాల్గొన్నారు.